కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
గురువారం 2, జనవరి 2025 16 పేజీలు



## ప్రజలకు పోలీసులు సమర్థవంతమైన సేవలు అందించాలి



16లో.. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# పోలీస్ ప్లాన్ సక్సెస్

# డిసెంబర్ 31 ప్రశాంతం



2 లో..



జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: కేరింతలతో ఉల్లాసంగా ఉత్సాహంగా 2024 ముగింపు నూతన సంవత్సరం 2025 కు స్వాగతం పలికిన యువకులు డిసెంబర్ 31 రోడ్లపైకి వచ్చి హంగామా సృష్టించి, వీధి దీపాలు, బోర్డులు, ఆస్తులు ధ్వంసం చేయడం, అనేక ఘర్షణలు పడిన సంఘటనలు గతంలో ఎన్నో ఉన్నాయి. కానీ 2024 డిసెంబర్ 31 రాత్రి బోర్డులు విధి దీపాలు ఆస్తులు ఎలాంటి ఘర్షణలు జరగకపోవడం పోలీస్ ప్లాన్ సక్సెస్ అయిందని జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు. 2024 డిసెంబర్ 31 సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలతో పాటు ముందు జాగ్రత్తగా సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఆస్తులు ధ్వంసం, ఘర్షణలు జరగకుండా ,సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు ప్రత్యక్షంగా పరిశీలించారు.

- రాత్రి రోడ్లపైకి రాని యువకులు
- ధ్వంసం కానీ బోర్డులు, వీధి దీపాలు
- ఎలాంటి ఆస్తి నష్టం, ఘర్షణాలు, జరగని వైనం
- సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- రోడ్డుపై ప్రధాన వీధుల గుండా పోలీస్ తనిఖీలు
- రాత్రి 12 తర్వాత రోడ్లపై కనిపించని యువకులు, వాహనాలు
- జిల్లాలో 300 పైన మందితో పోలీసు బందోబస్తు
- ప్రశాంతంగా ముగిసిన డిసెంబర్ 31 వేడుకలు

## రామగుండంలో 300 కోట్లతో

# అభివృద్ధి చేస్తున్నాం



రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ 16లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: సుమారు 300 కోట్ల రూపాయలతో రామగుండం నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఏ ఒక్క రైతన్నకు అన్యాయం జరగనివ్వమని, 2లక్షల వరకు రుణ మాఫీ అందరికీ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే 25వేల కోట్లకు పైగా రుణ మాఫీ చేశామని అన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు

# నాసిరకం కందిపప్పు సరఫరా



2 లో..

- గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు లోపిస్తున్న పౌష్టికాహారం
- జిల్లావ్యాప్తంగా పుచ్చు, పురుగు పట్టి పౌడర్‌గా మారిన పప్పు సరఫరా
- 2 నెల్లకోసారి టెండర్లు, తుంగలో తొక్కుతున్న నిబంధనలు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో లోపిస్తున్న పౌష్టికాహారం
- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలు బేఖాతార్

సుల్తానాబాద్ ప్రభాతవార్త : పేద ,మధ్యతరగతి గర్భిణీలు, బాలింతలు ,చిన్నారుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో అత్యధికంగా బడ్జెట్లో నిధులు కేటాయించి మాతా శిశు మరణాలను తగ్గించి, పౌష్టికాహారం అందించి తల్లి ,పిల్లల క్షేమం కోసం పిల్లల ఎదుగుదల కోసం పాటుపడుతుంది .కానీ ప్రభుత్వాల ఆశ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నిరాశగా మారుతుంది. పెద్దపల్లి జిల్లాలో అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేస్తున్న కందిపప్పు నాణ్యత లేకుండా నాసిరకమైన పుచ్చు ,పురుగు పట్టి పౌడర్ గా మారిన కందిపప్పును కాంట్రాక్టర్ అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేస్తున్నాడని విమర్శలు..

# పోలీస్ ప్లాన్ సక్సెస్ డిసెంబర్ 31 ప్రశాంతం





మొదటి పేజీ తరువాయి..

జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ధర్మపురి మున్సిపాలిటీలు ఉండగా 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలు కలుపుకొని 20 మండలాలు ఉన్నాయి. కాగా జిల్లాలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 వచ్చిందంటే చాలు రాత్రి 12 గంటలు మొదలుకొని 3 గంటల వరకు అనేక ఘర్షణాలు వీధి దీపాలు ధ్వంసం చేయడం బోర్డులు ధ్వంసం చేయడం రోడ్లపై కేకుల కటింగులు బ్యాండ్లతో ఊరేగింపులు స్పీడుగా వాహనాలు కేరింతలతో , వాహన ప్రమాదాలు పలు విధ్వంసాలు ఘర్షణలు జరిగి అనేక కేసులు అవుతుండేవి. గతంలో జరిగిన ఇలాంటి సంఘటనలు దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముందు జాగ్రత్తగా సమావేశాలు ఏర్పాటు చేసి విధ్వంసాలు జరగకుండా ఘర్షణలు జరగవద్దని సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు పకడ్బందీగా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇద్దరు డిఎస్పీలు ఆరుగురు సిఐలు 30 మంది ఎస్ఐలు మొత్తం 300 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఈ పోలీస్ సిబ్బంది అందరూ డిసెంబర్ 31 సాయంత్రం 5 గంటల నుండి విధులకు హాజరయ్యారు. మొదటగా జిల్లాలోని ప్రధాన వీధులలో చౌరస్తాలలో ముఖ్యమైన ప్రాంతాలలో సాయంత్రం ఐదు గంటల నుండి వాహనాలు తనిఖీ చేయడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. ఇట్టి విషయం పోలీసు బందోబస్తు జిల్లాలో ఎక్కువగా ఉన్నదని తెలుసుకున్న యువకులు ఇండ్ల వద్ద ఫంక్షన్ హాల్ లో తదితర ప్రాంతాలలో 2024 డిసెంబర్ 31 మద్యంతో పార్టీలు చేసుకున్నప్పటికీ ఆ ప్రాంతంలోనే వేడుకలు జరుపుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 12 తర్వాత రాత్రి యువకులు ఎవరు రోడ్లపైకి రాకపోవడం ఎలాంటి హంగామా , బోర్డులు వీధి బల్బులు కేకుల కటింగ్ తదితర ఘర్షణలు సృష్టించ పోవడంతో ప్రశాంతంగా 2024 డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

దీనికి అందరికి ముందు జాగ్రత్తగా జిల్లాలో పోలీసు బందోబస్తు ప్రతిష్టంగా ఉండడం చేతనే ఎలాంటి సంఘటనలు ఘర్షణలు, ఆస్తుల ధ్వంసం వాహన ప్రమాదాలు జరగలేదని, ఎలాంటి కేసులు నమోదు కాలేదని, జిల్లాలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం ప్రశాంత వాతావరణంలో డిసెంబర్ 31 వేడుకలు.**

అశోక్ కుమార్ జగిత్యాల జిల్లా ఎస్పీ జగిత్యాల జిల్లాలో 2024 డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నారని, ఇందుకు గాను ముందే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధ్వంసాలు, ఘర్షణలు రోడ్డు ప్రమాదాలు జరగవద్దని ఆస్తినష్టం ప్రాణ నష్టం జరగవద్దని ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు జిల్లాలో ఇద్దరు డిఎస్పీలు ఆరుగురు సిఐలు 30 మంది ఎస్ఐలు మొత్తం 300 మంది పైన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో డిసెంబర్ 31 వేడుకలు ముగిశాయని, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు

# మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త*



మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన నిరుపేద భూక్య యశోద అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ సపావట్ రాజు ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈసందర్భంగా బియ్యం సాయంగా అందించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లింగాల శ్రీరాములు, వెంకన్న, వెంకటేష్, దేవ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టాఫీసులో ఆధార్ సేవలు

*కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త*



కేసముద్రం పోస్టాఫీసులో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించినట్లు సబ్‌డివిజనల్ పోస్టల్ అధికారి సుచిందర్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన స్థానిక పోస్టాఫీస్‌లో విలేకరులతో మాట్లాడారు. మండల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్టాఫీస్ పని వేళల్లో ఈ ఆధార్ నమోదు సేవలు కూడా అందించడం జరుగుతుందన్నారు. తపాలాశాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు ఎన్నో సేవలను అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎస్‌పిఎం ప్రభాకర్‌తో పాటు బాబు, సాలయ్య, ఆపరేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లకు నాసిరకం కందిపప్పు సరఫరా

మొదటి పేజీ తరువాయి..

బలంగా వినిపిస్తున్నాయి. పెద్దపల్లి జిల్లాలో 760 అంగన్వాడీ సెంటర్లు ఉండగా అందులో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రతిరోజు ఒక్కపూట భోజనం పౌష్టికాహారమైన భోజనం అందించాలి.3 ఏళ్ల నుండి 5 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలకు అంగన్వాడి సెంటర్లలో అన్నం తో పాటు నిత్యం కందిపప్పులో ఆకుకూరలు వేసి పౌష్టికాహారం అందించాలి. కానీ కాంట్రాక్టర్ సరఫరా చేసే పప్పు నాసిరకరమైన పప్పు తో బాలింతలు గర్భిణులు పిల్లలకు వండి పెట్టడంతో పౌష్టికాహారం లోపించి అనారోగ్య బారిన పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు .మరికొందరు అంగన్వాడి సెంటర్లలో భోజనం పిల్లలకు తినిపియకుండా తమ ఇంటికి తీసుకెళ్లి తినిపిస్తున్నారు. మహిళ గర్భం దాల్చిన మూడు నెలల నుండి 15 నెలల వరకు పౌష్టికాహారం ఒకపూట అందించాలి. కానీ ఎవరూ కూడా వండిన పప్పు ఆహార పదార్థాన్ని ఎవరు తినడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ నాణ్యతలేని పప్పును కొనుగోలు చేసి సెంటర్లకు సరఫరా చేస్తున్నారు. అధికారుల తనిఖీలు లేకపోవడం కాంట్రాక్ట్ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మాతా శిశు మరణాల కు అడ్డుకట్ట వేయాలన్న ప్రభుత్వ లక్ష్యం దీంతో నీరు గారుతుంది. 2 నెల్లకోసారి నాణ్యమైన పప్పు ధాన్యానికి టెండర్లు పిలవాల్సి ఉండగా అట్టి నిబంధనలు తుంగలో తొక్కి అదే కాంట్రాక్టర్కు రెన్యువల్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేస్తున్న నాసిరకం కందిపప్పు పై విచారణ జరిపి నాణ్యమైన కందిపప్పును అంగన్వాడి సెంటర్లకు అందించి గర్భవతులు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

**మంత్రి సీతక్క ఆదేశాలు భేఖాతార్ ...**

అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే సరుకుల్లో నాణ్యత పట్ల కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇటీవల సచివాలయంలో తెలంగాణ ఫుడ్స్ విభాగం పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో తీవ్రస్థాయిలో ఆగ్రహం చేసిన విషయం అందరికీ తెలిసిందే. నామినేటెడ్ పద్ధతిలో కాంట్రాక్టర్లను ఎంపిక చేయడంపై ఆమె మండి పడ్డారు. ప్రతీది టెండర్ ప్రతిపాదికన అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లా అధికారులు మాత్రం ఇప్పటివరకు అట్టి ఆదేశాలను పట్టించుకోకపోవడం, టెండర్లను తుంగలో తొక్కి ఒకే కాంట్రాక్టర్కు రెన్యువల్ చేస్తూ వత్తాసు పలకడం కొస మెరుపు. ఇప్పటికైనా జిల్లా సంబంధిత అధికారులు అంగన్వాడి సెంటర్లలో నాణ్యమైన కందిపప్పును సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకొని గర్భవతులు బాలింతలు చిన్నారుల కు పౌష్టికాహారం అందే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు



# భారతదేశ మాజీ ప్రధాని దివంగత డా"మన్మోహన్ సింగ్ సంతాపం

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 1*

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలైన గౌరవ శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జీ గౌరవ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు.ఒక ఆర్థిక వేత్తగా ఒక అధ్యాపకుడిగా రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, రాజ్యసభ సభ్యుడిగా ప్రతిపక్ష నాయకుడిగా సంస్కరణలు కు అద్యుడుగా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారు మన్మోహన్ సింగ్ గారు.మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావులు మన్మోహన్ సింగ్ గారువిద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి తీసుకువచ్చారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి మరణం దేశానికి తీరని లోటు పూడ్చలేనిది.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటిస్తూ ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ సంతపాన్ని తెలియజేస్తున్న రాయపర్తి మండలం నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్ రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాలకుర్తి సోమేశ్వర దేవస్థానం చైర్మన్ శ్రీకృష్ణమాచార్యు లవర్తన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి. రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, ప్రధాన కార్యదర్శి సోమవు శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# చరిత్ర తెలిస్తేనే చరిత్ర సృష్టించగలం

*జనవరి 1, ప్రభాతవార్త బాలసముద్రం*

భారతదేశంలో బహుజన వీరుల వీరోచిత వాస్తవ చరిత్ర తెలుసుకుంటేనే చరిత్ర సృష్టించలమని వివిధ సంఘాల నాయకులు అన్నారు. భీమా కోరేగాం యుద్ధ వీరుల 207 వ విజయ దివస్ సందర్భంగా బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మదుపాక ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన వేడుకల్లో విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు చిట్యాల బాబు, మ్యాకాల యాదగిరి, డాక్టర్ ఎల్లయ్య, బిఎస్పి పార్టీ నాయకులు గంధం శివ, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ట్రైబల్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉదయ్ సింగ్ లు మాట్లాడారు. ఈ దేశ మూలవాసీ వీరుల నిజమైన చరిత్రను ఈ దేశ బ్రాహ్మణీయ పాలకులు కావాలనే తెలియకుండా చేశారని, అంటరానితనాన్ని అనుభవించిన, మానవ హక్కులు లేక, కనీసం మనుషులుగా కూడా చూడని పేశ్వా బ్రాహ్మణుల అనచివేతపై తిరుగుబాటు చేసిన మహరులు, చమర్లు 1818 లో పీశ్వా రాజ్యాన్ని ఓడించి బ్రిటిష్ వారికి అధికారం అప్పగించారని అన్నారు. శివాజీ మహరాజు మొదలుకొని అంబేద్కర్ వరకు శూద్ర నాయకుల చరిత్ర తెలుసుకొని, ఆ వీరుల స్ఫూర్తితో బహుజన హక్కులు సాధించుకోవాలని అన్నారు. క్రాంతి కుమార్, డాక్టర్ నవీన్, కందుల కొమురయ్య, బంగారు బాబు, స్వీగారపు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# అడవులు కాపాడడమే ప్రభుత్వం బాధ్యత పార్కుల అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అడవులు కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ మండల అంబారీపేట్ గ్రామ ఫారెస్ట్ లో నగర్ వన్ యోజన కార్యక్రమం లో భాగంగా బుధవారం 2కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యా లఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రజలకు ప్రశాంతమైన పచ్చదనం తో కూడిన ఆహ్లాదకర వాతావరణం కోసం నగర్ వన్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.జగిత్యాల పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో 400 ఎకరాలలో విస్తరించి ఉన్న అంబర్ పెట్ పరిసర ఫారెస్ట్ ప్రాంతం జగిత్యాల ప్రజలకు కనువిందు చేయనుంది.అర్బన్ పార్కులో వాచ్ టవర్, సోలార్ బోర్ పంపులు పగోడా వివిధ జంతువుల చిత్రాలు తదితర వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జగిత్యాల పట్టణ ప్రజలు కాంక్రీట్ జంగిల్ నుండి ఆహ్లాదకరమైన వాతావరణం అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు నేటి సమాజం లో పిల్లలకు అడవుల పై అవగాహన అవసరం ఉందనీ అన్నారు. ఏకోటురిజం, మున్సిపల్, సీడీపీ,కలెక్టర్ తదితర నిధులతో అర్బన్ పార్క్ అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు.జగిత్యాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగం గా ఉంటుంది అన్నారు ఎమ్మెల్యే. జనవరి 20 వరకు ప్రారంభం చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం అని, అధికారులతో కలిసి అభివృద్ధి పనులు పరిశీలన చేశానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రవి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్,మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అచ్యుత రావు,కౌన్సిలర్ లు బద్దం లత జగన్,కోలగాని ప్రేమలత సత్యం,కూతురు రాజేష్,తోట మల్లికార్జున్,కోరే గంగమల్లు,అల్లే గంగాసాగర్, కో ఆప్షన్ సభ్యులు, ఎఫ్ ఆర్ వో పద్మ రావు, డిఆర్ఓ శ్రీనివాస్,నాయకులు దాసరి ప్రవీణ్,రామ్మోహన్‌రావు, క్రతోజ్ గిరి, మహేష్, కూతురు శేఖర్,చి మనోహర్,జంగిలి శశి, భూమయ్య,శ్రీనివాస్ రావు, లవంగ శ్రీనివాస్, మల్లేష్,అంజి రెడ్డి,భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనాధ బాలికలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బాల సదన్ అనాధ బాలికలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ డ్రాయింగ్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డా.బొనగిరి నరేష్,లక్ష్మి నారాయణ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన పెరిక పల్లె గ్రామస్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసిన తిప్పన్నపెట్ మధిర గ్రామం పేర్క పల్లి గ్రామ ప్రజలు. పెర్కపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని,తిప్పన్న పెట్ గ్రామ పంచాయతీ నుండి పెర్కపల్లి 3 కిమీ దూరం ఉన్నందున,ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పొందడం లో జాప్యం జరుగుతుందని,గ్రామం లో దాదాపు 1500 జనాభా ఉందని,గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి వినతిపత్రాన్ని అందజేసిన పెర్కపల్లి గ్రామ ప్రజలు.

## మానసిక సమస్యల కారణంగా రైతు ఆత్మహత్య

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన మోతెం శ్రీనివాస్ (55) అనే రైతు మానసిక సమస్యతో బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కుమారుడు వినయ్ తెలిపిన వివరాల ప్రకారం.... శ్రీనివాస్ 10 సంవత్సరాల క్రితం సౌదీ అరేబియా నుండి తిరిగి వచ్చినప్పటి నుండి మానసిక ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నాడని, వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నప్పటికీ శ్రీనివాస్ ఆందోళన, నిరాశను అనుభవించాడని అన్నారు. బుధవారం వినయ్ తల్లి పొలం పనులకు వెళ్లడంతో శ్రీనివాస్ ఇంట్లో ఒంటరిగా ఉన్నాడని, తిరిగి చూసేసరికి శ్రీనివాస్ దూలంకు చీరతో వేలాడుతూ కనిపించాడని పేర్కొన్నారు. అతడిని బతికించే ప్రయత్నం చేసినా శ్రీనివాస్ మృతి చెందినట్లు నిర్ధారించినట్లు, తన తండ్రి మరణానికి మానసిక సమస్యలే కారణమని, ఎవరితోనూ సంబంధం లేదని పేర్కొంటూ వినయ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి సమీపాన జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమా దంలో రామయ్య పల్లె గ్రామానికి చెందిన దంపతులు మృతి చెందారు.స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామయ్య పల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య (60) కూస భాగ్యమ్మ (55) దంపతులు వారి గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై ధర్మపురి లోని చర్చికి వెళ్లారు. ప్రార్థనలు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఎదురుగా వేగంగా వస్తున్న కారు వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో చంద్రయ్య అక్కడికక్కడే మరణించగా, భాగ్యమ్మకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం ఆమెను 108 వాహనంలో జగిత్యాల లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఉదయం వేళలో మరణించింది. కారు నడిపింది మంచిర్యాలకు చెందిన నూలుకొండ ఆస్వమాన్ గా గుర్తించడం జరిగిందని, మృతుడి కోడలు కూస సునిత ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

మానకొండూర్ ప్రభాతవార్త :

మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన మొగిలిపాక తిరుపతి గౌడ్ అనే గీత కార్మికుడు ప్రమాదవశత్తు ఈత చెట్టు పై నుండి కింద పడడంతో బుధవారం తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రైవేట్ వాహనంలో చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలించారు. తీవ్ర గాయాలైన తిరుపతి గౌడ్ ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# నేరాలు-దారుణాలు

## ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి -ఇద్దరిపై కేసు నమోదు

భీమారం, ప్రభాతవార్త



మండల కేంద్రంలో డిసెంబర్ 31న రాత్రి ద్విచక్రవాహనం వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందారు. వివరాల ప్రకారం భీమారం గ్రామానికి చెందిన ఆకునూరి భూమారాజం అనే వ్యక్తి బస్టాండ్ నుండి తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన మైనర్ బాలుడు బోయిని హర్షిత్ గ్రామానికి చెందిన గండి వంశీ ద్విచక్ర వాహనం తీసుకొని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి భూమారాజంను ముందు నుండి ఢీకొన్నారు. ఈ క్రమంలో భూమారాజంకు తలకు తీవ్రగాయాలు కాగా అంబులెన్స్‌లో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య ఆకునూరి లత ఫిర్యాదు మేరకు బోయిని హర్షిత్, గండి వంశీలపై కేసునమోదు చేసినట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు. మృతునికి భార్యతో పాటూ కొడకున్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి బ్యాంకు ఉద్యోగి మృతి

ఓదెల ప్రభాతవార్త:



కొలనూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో క్లర్క్ గా ఉద్యోగం చేస్తున్న జమ్మికుంట మండలం, కోరపల్లి గ్రామానికి చెందిన తీగల రవికిరణ్ రోజువారీ డ్యూటీలో భాగంగా కొలనూరు లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో క్లర్క్ గా పనిచేస్తు, ప్రతిరోజూ కొరపల్లి నుంచి కొలనూర్ కి డ్యూటీ కి వచ్చి వెళ్తాడు, అదేవిధంగా తేది 31/12/2024 న కూడా డ్యూటీ కి వచ్చి డ్యూటీ అనంతరం తిరిగి రాత్రి ఇంటికి తన ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా ఓదెల గ్రామ శివారు లోని పద్మశాలి సంఘం గోదాం దగ్గరకు వచ్చేసరికి రోడ్డు పై తను నడుపుతున్న బైక్ అదుపు తప్పి కిందపడిపోగా శరీరం పై బలమైన గాయములైె స్పృహ తప్పి పోగ అది గమనించిన తన బంధువు రవికిరణ్ నీ వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినాడు అని మృతుని భార్య తీగల మోనిక దరఖాస్తు ఇవ్వగా పొత్కపల్లి శీ. దీకొండ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతునికి భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నట్లు తెలిపారు

## ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు గుండెపోటుతో యువకుడు మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్రంలో ఫైనాన్స్ కంపెనీల వేధింపులతో నిత్యం మరణాలు సంభవిస్తున్నాయి. తీసుకున్న అప్పు తిరిగి చెల్లిస్తున్నప్పటికీ ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో గుండెపోటుకు గురై యువకుడు మృతి చెందిన విషాద ఘటన హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కమలాపూర్ మండలం వంగపల్లిలో ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు గుండెపోటుతో యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడి తల్లి తెలిపిన వివరాల ప్రకారం..... కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని ఆర్యాన్ ఫైనాన్స్ అనే ఓ ప్రైవేటు కంపెనీలు 75 వేల రూపాయలు అప్పుగా తీసుకొని 24 నెలలకు గానూ ప్రతి నెల 4350 రూపాయలు చెల్లిస్తున్నామని, అయినప్పటికీ కూడా ఇబ్బందులకు గురి చేస్తుండగా గూడూరులో బంధువుల ఇంటికి వెళ్లడంతో అక్కడికి సైతం వచ్చి ఇబ్బందులకు గురి చేయడంతో మనోవేదన గురైన తమ కుమారుడు మంగళవారం సాయంత్రం గుండెపోటుకు గురికాగా వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ లో మరణించాడని రోదిస్తూ తన తల్లి తెలిపింది. తమ కుమారుడి మృతికి కారణమైన ఆర్యన్ ఫైనాన్స్ కంపెనీ పై చట్టరీత్య చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఇచ్చిన హామిని నెరవేర్చి మాకు న్యాయం చేయాలి

**-సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి అధ్యక్షుడు మహంకాళి వీరన్న**

మహబూబాబాద్ టౌన్, జనవరి1, ప్రభాతవార్త: గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామిని నెరవేర్చి సమగ్ర శిక్ష కుటుంబాల్లో వెలుగులు నింపాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో 24వ రోజు బుధవారం తమ పిల్లలతో ప్లకార్డులు ప్రదర్శించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులతో ప్రభుత్వం జరిపిన చర్చిలు విఫలమైనందున సమ్మెబాట పట్టామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులపై సానుకూలంగా నిర్ణయం తీసుకొని ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఖాదర్, 16కేజీబివిల ప్రత్యేక అధికారిణిలు, సరస్వతి, మున్ని, నీలిమ, సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభాకర్, గణేష్, రవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి

మహబూబాబాద్, జనవరి1, ప్రభాతవార్త: స్వాతం త్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర నాయకులు సింగు రమేష్ మాతృమూర్తి సింగు సత్తెమ్మ (95) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. తన భర్త స్వర్గీయ సింగు నర్సయ్య హైద్రాబాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆ రోజుల్లో నర్సయ్యకు ధర్మపత్నిగా సత్తెమ్మ కూడా వారికి చేదోడు వాదోడుగా ఉండి పనిచేశారు. నర్సయ్య తన స్వగ్రామం జయ్యారంలో సర్పంచ్‌గా విధులు నిర్వహించారు. సత్తెమ మరణంతో తెలంగాణ గాంధీ స్మారక నిధి, గాంధేయ నిర్మాణ సంస్థలు సంతాపాన్ని ప్రకటించారు. అదేవిధంగా టిజిఎస్‌నిధి అధ్యక్షులు జి.వి సుబ్బారావు, సెక్రటరీ కె.రంగారావులు వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. కాగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నలు ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుమారుడు సింగు రమేష్, సింగు శ్రీనివాస్, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథి, సాదుల శ్రీనివాస్, సూర్నపు సోమయ్య, రవీందర్ గుప్తా, లింగారెడ్డి, మార్నేని రఘు, మున్సిపల్ ఉద్యోగులు కిషోర్, సుధాకర్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## మద్యం షాపులను రద్దు చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి1, ప్రభాతవార్త: మత్తు పదార్థాలు, మద్యం షాపులను రద్దు చేయాలని సిపిఎం వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి ఎక్సైజ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సమ్మెట రాజమౌళితో కలిసి ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్‌లో ఏ సమయంలోనైనా మద్యం దొరుకుతుందని దీంతో యువత రోజురోజుకు చెడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యువత డిగ్రీలు, పిజిలు చదివి ఉద్యోగ అవకాశాలు లేక మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారన్నారు. గత ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే మత్తుపదార్థాలు, మద్యంపై ఉక్కుపాదం మోపుతామని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గత ప్రభుత్వం రాత్రి 10గంటల వరకు షాపులు నడిపిస్తే ఈ ప్రభుత్వంలో 12గంటల దాకా షాపుల్లో మద్యం అమ్ముతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని, బెల్టుషాపులను అరికట్టాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యాకయ్య, హేమనాయక్, భాగ్యమ్మ, శ్రీనివాస్, లాలయ్య, వెంకన్న, ఉపేంద్ర, వీరభద్రం, శ్రీనివాస్, దేవేందర్, యాకన్న, వెంకన్న, మల్లేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో మాజీ ఎంపి జన్మదిన వేడుకలు

కురవి, జనవరి1, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవిత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నేతలు బుధవారం స్థానిక భద్రకాళి సమ్మేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, చిన్నం భాస్కర్, సాంబశివరావు, ఇరుగు వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన లక్కాకుల సద్గురు తల్లి, ప్రముఖ న్యాయవాది సుతారి శ్రీనివాస్ తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కౌన్సిలర్లు నాగభూషణం, అన్వర్, నాయకులు ఆడెపు మధు, పుప్పాల నాగరాజు, రాఘవులు తదితరులున్నారు.

## నిరుపేద మహిళలకు చీరెల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కల్వకోట గ్రామంలో గల చర్చిలో ఇటీవల ఫైర్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించిన ఒలుగొత్తుల సుధాకర్ 17మంది పేద, ఒంటరి మహిళలకు తనవంతు సహాయంగా చీరెలు అందజేశారు. నూతనంగా సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుంకేపాక స్వామి, బంగారి పుష్ప, విశ్వసులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

కురవి, జనవరి1, ప్రభాతవార్త: మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన బోనాల కామలమ్మ ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మరణించింది. ఎస్సై సతీష్ కథనం ప్రకారం డిసెంబర్ 20న కట్టెల పొయ్యిమీద వేడినీళ్లు కాగపెడుతుండగా ప్రమాదవశాత్తు ఆమె దుస్తులకు మంటలు అంటుకోవడంతో మాంటలు ఆర్పే క్రమంలో తన భర్త రవికి గాయాలు అయ్యాయి. దీంతో కమలమ్మను ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ డిసెంబర్ 31 మంగళవారం రోజు మరణించింది. మృతురాలి తమ్ముడు దాసరి మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు

కురవి, జనవరి1, ప్రభాతవార్త: నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకొని బుధవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు, మండల కార్యదర్శి నిమ్మశెట్టి మురళి, నాయకులు రమేష్, సిద్ధు, మనీషా, అరుణ, సంజయ్, మమత, చిన్ను, నాగరాజు, పండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి కవిత జన్మదిన వేడుకలు

బయ్యారం, జనవరి1, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవిత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారంలోని ఎస్సీకాలనీ, గంగ బజారు, ఉప్పలపాడు గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లలో పిల్లలకు కుర్చిలు, స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. అనంతరం బయ్యారం ప్రధాన రహదారి ప్రక్కన కేక్ కట్‌చేసి టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆంగోతు శ్రీకాంత్, సొసైటి వైస్‌చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య, వజ్ర భద్రయ్య, బానోత్ లక్ష్మణ్, బానోత్ మురళి, యాకయ్య, జగన్, శ్రీనివాస్, ఉదయ్, సంపత్, సుగుణ, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## వైభవోపేతంగా లక్ష పుష్పార్చన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతీ మాత దేవాలయంలో సామూహిక లక్ష పుష్పార్చన బుధవారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఆలయంలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు చేపట్టారు. అనంతరం ఆలయ



ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి ఉత్సవ మూర్తికి లక్ష పుష్పార్చనను ఘనంగా చేపట్టారు. ఈ మేరకు రంగు రంగు పూలతో ఆలయాన్ని అలంకరించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్‌లతో పాటూ ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేదాలను వివరించింది వ్యాసభగవానుడు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



సంస్కృత భాషలో సామాన్య ప్రజలకు అర్థం కాకుండా కఠినంగా ఉన్న వేదాలను విభజించి 18 పురాణాలుగా వివరించి మహానుభావుడు వ్యాసభగవానుడని బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. పట్టణంలోని వాసవీ కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా బ్రహ్మ వైవర్తన పురాణ ప్రవచనం బుధవారం ప్రారంభమైంది. మహేశ్వరశర్మ ప్రవచనం చేస్తూ వేదాలను విభజించినందుకు వేద వ్యాసుడన్నారన్నారు. పాశ్చాత్య విష సంస్కృతి మోజులో ఆధునిక జీవనానికి అలవాడు పడిన మనందరికీ వ్యాసుల వారు అందించిన అష్టాదశ పురాణాలు ధర్మ మార్గాలని మహేశ్వరశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, నిర్వాహణ కమిటీ చైర్మెన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు వనపర్తి చంద్రం, బోగ శ్రీధర్, రాచమడుగు శ్రీనివాస్‌రావు, పిన్నంశెట్టి భానుమూర్తి, వద్నాల రామారావు, మంచాల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పల ఇరుముడి

మహబూబాబాద్, జనవరి1, ప్రభాతవార్త: గత 45రోజులుగా అయ్యప్ప స్వాములు కఠోర దీక్ష చేపట్టి బుధవారం ఇరుముడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇరుముడి కార్యక్రమాన్ని స్థానిక అయ్యప్ప ఆలయంలో ప్రధాన తంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురుస్వామి రామసాయం జయపాల్‌రెడ్డి ఇతర స్వాములతో కలసి ఇరుముడి ధారణ నిర్వహించారు. అనంతరం శరణుఘోషతో శబరిమలై బయలుదేరారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

## -ఉమ్మడి జిల్లాకో జోనల్ సిస్టమ్ ఏర్పాటు చేస్తే బాగుండేది
## - క్రమశిక్షణకు మారు పేరు డిటిఎఫ్ యూనియన్
## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జోనల్ విధానం, 317 జిఒ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గొడ్డలిపెట్టులా ఉందని రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాకో జోనల్ పేరిట పది జోనళ్ళు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ యూనియన్ రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం జగిత్యాలలోని ఇందిరాభవన్ లో టీచర్లతో కలిసి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ డిటిఎఫ్ క్రమశిక్షనకు మారు పేరు అని చెబుతూ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం చేస్తున్నాధన్నారు. 317 జీ ఓలో జోనల్ విధానం ఏర్పాటు సరిగా లేకపోవడంతో అది ఉద్యోగులకు గొడ్డలుపెట్టులా ఉందన్నారు. దీని పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందదాన్నారు. ఉద్యోగ, ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. నేను పట్టభద్రుల ఎమ్మెల్సీగా మీ ప్రతినిధి అని ఎమ్మెల్సీగా నా విజయంలో మీపాత్ర మరువలేనిదని పేర్కొ న్నారు. శాసన మండలిలో టీచర్లు, ఉద్యో గుల సమస్యలు , నిరుద్యోగులైన పట్టభద్రులకు ఉపాధిపై పలు మార్లు చర్చించ్చానని జీవన్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ల నియామాకం, బదిలీలు, పదోన్నాతులు చేపట్టిందని ఇక ఉద్యోగులకు పిఆర్సి, డీఏ లు పెండింగులో ఉన్నాయనని వివరించారు. ఖాళీల మేరకు ఉద్యోగాలు భర్తీ చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించ్చిందని, దానిలో భాగంగానే నిన్న టెట్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. సమాజ నిర్మాణంలో విద్య ప్రధానమని అందుకే విద్య ప్రాథమిక హక్కుల్లో చేర్చాబడిందని, విద్యాభివృద్ధికి టీచర్లు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. 2004 తర్వాత ఉద్యోగం పొందినవరికి కాంట్రీభ్యుషన్ పెన్షన్ స్కీమ్ వర్తిస్తుందని, అంతకంటే ముందు ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ వరుస్థిస్తుందాన్నారు. పాఠశాలల్లో స్కావేంజర్ల నియామకం రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో చేపట్టాగా జగిత్యాల జిల్లలో కలెక్టర్ నిధులు లేవని చేపట్టలేదని డిటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, ఇతర టీచర్లు జీవన్ రెడ్డి దృష్టికి తేగా ప్రతి పాఠశాలలో ఒక స్కావేంజర్ ఉండేలా కలెక్టర్ తో మాట్లాడతానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. జగిత్యాలలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్య హబ్ గా చేశానని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రిస్క్ తీసుకుని అందరిని మెప్పించి స్థల సేకరణ చేసి సొంత భవనాలు నిర్మాణం చేశానని జీవన్ రెడ్డి తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు రూపొందించిన క్యాలెండర్ ను గాజుల రాజేందర్, ముకేశ్ ఖన్నా, రఘువిర్ గౌడ్, దుర్గయ్య, రేపల్లె హరికృష్ణ తదితర నాయకులతో కలిసి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. వాకార్స్ అసోసియేషన్ సభ్యులు గౌతమ్ రెడ్డి ,టివి సూర్యం, ప్రభాకర్ రావు, పాత్రికేయులు ఎన్నం కిషన్ రెడ్డి, పన్నాల లక్ష్మారెడ్డి ,రాజ్ కుమార్,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి , అల్లాల సరిత రమేష్ రావు, నాగిరెడ్డి రజిత, చిట్ల లత, పెరుకపల్లె ప్రజలు, ప్రయివేట్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మెడికల్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం చింతకుంట చెరువు సమీపంలో ని శ్రీ సూర్యనారాయణ ధనలక్ష్మి సహిత ధన్వంతరి దేవాలయంలో హోల్ సేల్ మెడికల్ అసోసియేషన్ రూపొందించిన 2025 నూతన సంవత్సర కాలమానిని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి శ్రీ వి.ఉపేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ధన్వంతరి దేవాలయంలో సత్సంగం హారతి అనంతరం డాక్టర్ ఉపేందర్ కాలం మానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చిలక ముక్కు నాగరాజు, హోల్సేల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు గాలిపల్లి నరసయ్య, వడ్లకొండ రవీందర్, పాల్తేపు శంకర్, ఆలయ ఫౌండర్ డాక్టర్ రాజన్న, ఆలయ అధ్యక్షుడు పాల్తే పు శంకర్, కార్యదర్శి వి., శంకర్, డాక్టర్ ధనుంజయ,తవుటు రామచంద్రం, డాక్టర్ వెంకట రాజం, గుండ సుధాకర్,సుబ్బారావు, రాధా కిషన్,నీలి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఏర్పాటుపై సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు పై శుక్రవారం ( జనవరి 2) న సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్టు జిల్లా సహకార అధికారి సి హెచ్ మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం మధ్యాన్నం రెండు గంటలకు నిర్వహించనున్న సమావేశంలో జిల్లా లో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు అంశాన్ని చర్చిస్తారు. సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సహకారవేత్తలు సమావేశం లో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా సహకార అధికారి ఆ ప్రకటన లో కోరారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో టిపిఎఫ్ అదోనయ్ మినిస్ట్రీస్ చర్చ్‌లో కుమ్మరి సునీత దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంచుకున్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జి.జీవరత్నం, జి.ప్రేమల, జింక రాజేందర్, సాగుపట్ల దేవయ్య, తిక్కల ఎల్లయ్య, జింక సుధాకర్, జింక రాజవ్వ, గొట్టిముక్కుల రాజవ్వ, చెలిమేలా మల్లవ్వ తదితరులున్నారు.

## వాయిస్ ఆఫ్ లవ్ చర్చిలో దుప్పట్ల పంపిణి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నర్సింహుని పేటలోని వాయిస్ ఆఫ్ లవ్ చర్చిలో బుధవారం పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసిన అనంతరం 20 మందికి దుప్పట్ల పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, వాయిస్ ఆఫ్ లవ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎజ్రా మల్లేశం, సభ్యులు అబ్రహం కిష్టయ్య, దీప ప్రార్థన రేఖ కొండయ్య తదితరులు పాల్గొన్నారు...

# జగిత్యాల వార్త



## పెంచిన హమాలీ రేట్ల జిఓ ను విడుదల చేసి బకాయిలను చెల్లించాలని నిరసన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



పెంచిన హమాలీ రేట్ల జి ఓ ను విడుదల చేసి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల సివిల్ సప్లై హమాలీ యూనియన్ అద్వర్యం లో బుధవారం సివిల్ సప్లై గోదాం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో హమాలీ రేట్లను పెంచుతామని ప్రకటించి పెంచలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా హమాలీ రేట్ల విషయం లో ఎలాంటి హామీ ఇవ్వలేదని, వెంటనే తమ హమాలీ ల రేట్లను పెంచి తమకు న్యాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమం లో హమాలీ సంఘ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమ లులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికా రుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహిం చరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో బుధవారం 2025 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యూ ఇయర్ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాం సుందర్, కోశాధికారి గడ్డం శ్యాం కుమార్ క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాంసుందర్, పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడారు. కొత్త సంవత్సరంలో నూతన ఉత్సాహంతో సమష్టిగా ముందుకు సాగుతూ మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు అల్లంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, జక్కం మారుతి, సీనియర్ జర్నలిస్టులు కోల లక్ష్మణ్, మాదాసు రామ్మూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, దయానంద్ గాంధీ, తగరపు శంకర్, పాలకుర్తి విజయ్ కుమార్, ఇజ్జగిరి శ్యాం, కెఎస్ వాసు, బైరం సతీష్, మామిడి సత్యనారాయణ, దబ్బెట శంకర్, సివిఆర్ కుమార్, మూల శంకర్, రాజ్‌కుమార్, మాటేటి శ్రీనివాస్, నీల శ్రీనివాస్, శ్రీనివాస్, రంగు తిరుపతి, సందుపట్ల తిరుపతి రెడ్డి, రాందేని సదానందం, కంది నాగరాజు తదితరులున్నారు.



# డిఎస్పీని ఘనంగా సన్మానించిన పేట భాస్కర్

మెట్‌పల్లి,ప్రభాతవార్త :

మెటుపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు ను బుధవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్.ఈ సందర్భంగా డిఎస్పీ ని ఘనంగా సన్మానించారు.అనంతరం పేట భాస్కర్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో డిసెంబర్ 31 న ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత ను ప్రజలను సమన్వయం చేయడం లో డిఎస్పీ అడ్లూరి రాములు ఆద్వర్యంలో వారి అధికారులు పోలీసు బృందాల కృషి అభినందనీయమని కొనియాడారు. డిఎస్పీ ని సన్మానించిన వారిలో మున్నునుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి



వేములవాడ బ్రహ్మం,శనిగారపు రాజేష్ లు వున్నారు.

## రాధా గోవర్ధన ధారి మందిరంలో వైభవంగా పుష్పాభిషేక మహోత్సవం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలం లోని పెద్దాపూర్ ఇస్కాన్ ఆలయంలో పుష్పాభిషేక మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది భక్తులు తరలిరాగా..కృష్ణ భగవన్నామ సంకీర్తనలతో ఆలయం మారుమ్రోగింది. భగవంతునికి ఎన్నోరకాల లక్షల పుష్పాలతో అభిషేకం చేశారు..సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.మందిర



నిర్వహుకులు నరహరి ప్రభుజీ ప్రవచనం ఇచ్చారు.. పాత సంవత్సరం కొత్త సంవత్సరం భగవంతుని సన్నిధిలో ఉండి, ఎప్పుడూ నామ స్మరణ లో ఉంటూ భగవంతుడితో శాశ్వత సంబంధం దృఢంగా ఏర్పరుచుకోవాలి అన్నారు... ఈ కలియుగంలో భగవన్నామ స్మరణ ఒక్కటే మార్గం అని, మరియు భగవద్గీత చదవడం, కృష్ణ చైతన్య భక్తి ఆచరించడం ఒక్కటే మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల మండల, గ్రామాల, వివిధ జిల్లాల నుండి భక్తులు తరలిరాగా.. అందరూ సంకీర్తనలో పారవశ్యం పొంది నృత్యం చేశారు. తదనంతరం భోజన కృష్ణ ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## మాజీ మంత్రి కొప్పులకు శుభాకాంక్షల వెల్లువ

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని బిఆర్ ఎస్ నాయకులు ఆంగ్ల నామ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల బారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఎలేటి కృష్ణారెడ్డి ,రాజరాంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, మారం జగన్మోహన్ రెడ్డి, ఎండి రియాజ్ , శాన బండ గ్రామశాఖ అధ్యక్షులు ,గాదం భాస్కర్, దుర్గం కృష్ణ, చొప్పదండి సురేందర్, బూరగడ్డ మోనిక, రాజశేఖర్ ,తదితరులు ఉన్నారు

## రాధా గోవర్ధన ధారి మందిరంలో వైభవంగా పుష్పాభిషేక మహోత్సవం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలం లోని పెద్దాపూర్ ఇస్కాన్ ఆలయంలో పుష్పాభిషేక మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది భక్తులు తరలిరాగా..కృష్ణ భగవన్నామ సంకీర్తనలతో ఆలయం మారుమ్రోగింది. భగవంతునికి ఎన్నోరకాల లక్షల పుష్పాలతో అభిషేకం చేశారు..సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.మందిర నిర్వహుకులు నరహరి ప్రభుజీ ప్రవచనం ఇచ్చారు.. పాత సంవత్సరం కొత్త సంవత్సరం భగవంతుని సన్నిధిలో ఉండి, ఎప్పుడూ నామ స్మరణ లో ఉంటూ భగవంతుడితో శాశ్వత సంబంధం దృఢంగా ఏర్పరుచుకోవాలి అన్నారు... ఈ కలియుగంలో భగవన్నామ స్మరణ ఒక్కటే మార్గం అని, మరియు భగవద్గీత చదవడం, కృష్ణ చైతన్య భక్తి ఆచరించడం ఒక్కటే మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల మండల, గ్రామాల, వివిధ జిల్లాల నుండి భక్తులు తరలిరాగా.. అందరూ సంకీర్తనలో పారవశ్యం పొంది నృత్యం చేశారు. తదనంతరం భోజన కృష్ణ ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణి

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో అభాగ్యులకు అండగా ప్రభుత్వ విప్ ఆడ్లూరీ అంటూ నిరుపేదలకు ఉచిత దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ,అమరగొండ సత్యనారాయణ గౌడ్ ధర్మపురి నియోజక వర్గం యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజుల విజయ్ , బొంగాని హరీష్ ,పరకాల మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పెగడపల్లి, ప్రభాత వార్త:



మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలో క్రిస్టియన్ బిలీవర్స్ అసెంబ్లీ ప్రార్థన మందిరం, సి ఎస్ ఐ చర్చ్, జీవజల మందిరం, పరిశుద్ధ మందిరం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.




## అయ్యప్ప ఆలయ ఆధ్యక్షుని సన్మానం

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



మెట్‌పల్లి అయ్యప్ప దేవాలయం అధ్యక్షులుగా ఎన్నికైన గురు స్వామి దొమ్మటి ప్రవీణ్ ను బుదవారం జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని గొప్ప గొప్ప పదవులు చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు కార్యదర్శి ఎల్మి రవి వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ దేవాలయ కార్యదర్శి చిటిమెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:



స్నేహాలయా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు స్నేహితులందరూ కలిసి కుటుంబ సమేతంగా ఆటపాటలతో ఆనందంగా గడిపారు పాటల పోటీలు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధాన చేసారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు స్నేహాలయ్య ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్ వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు నవీన్ మధుమిత కార్యదర్శి ఎల్మి రవి దేవరశెట్టి వెంకన్న మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దొంగ మల్లన్న హుండీ ఆదాయం లెక్కింపు

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేటలో నిర్వహించిన మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా భక్తులు హుండీలో వేసిన కానుకలు, నగదు రూపాయలను బుధవారం రోజున దేవాలయ ఆవరణలో లెక్కించారు.దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ మురళి పర్యవేక్షణలో మల్లికార్జున స్వామి హుండీ ఆదాయాన్ని లెక్కించారు హుండీ ఆదాయం 21 లక్షల 44000 రూపాయలు, మిశ్రమ బంగారం ఎనిమిది వందల ఇరవై మిల్లీగ్రాములు, 905 గ్రాముల మిశ్రమ వెండి, ఏడువారాలపాటు సేవా టికెట్ల ద్వారా ఐదు లక్షలు సమ కూరాయని మల్లికార్జున స్వామి మొత్తం ఆదాయం 26 లక్షల 44 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్ట్ కొండూరు శాంతయ్య తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, అర్చకులు రాజేందర్ శర్మ, పోలీస్ సిబ్బంది, లలితా సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రిజర్వేషన్లపై అపోహలను తొలగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

బీసీల 42 శాతం రిజర్వేషన్లపై అపోహలను తొలగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బీసీల సమావేశానికి ముఖ్యఅతిథిగా పర్శ హన్మాండ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ పోయిన అసెంబ్లీ ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ పేరిట కామారెడ్డిలో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేసిందని దాన్ని అమలు చేయాలన్నారు.దేశవ్యాప్త జనగణన సెన్సెస్ లో భాగంగా కులగణన కూడా చేయాలని తెలం గాణ సీఎం రేవంత్ రెడ్డి ఏ ఐ సి సీ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి ఆ పార్టీలో ఆమోదింప చేసినారని అందుకు మా సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కుల గణన లో భాగంగా బీసీల రిజర్వేషన్ 42శాతాన్ని ఈ తెలంగాణలో అమలు చేసి చూపిస్తే సంతోషమన్నారు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ మధ్యల బీసీ నినాదం,ఉద్యమం పేరిట హల్చల్ చేస్తున్నదని ఆమె నాయకత్వం బీసీలకు అక్కర్లేదని పర్శ హన్మాండ్లు అన్నారు, బీసీల ఉద్యమంపై కవిత పెత్తనం చేస్తే సహించేది లేదని హన్మాండ్లు హెచ్చరించారు. బీసీల హక్కులకై, రాజ్యాధికారం కొరకై రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేశామని అన్నారు. కామారెడ్డి టు కరీం నగర్ వరకు పాదయాత్ర చేశామని, విద్యార్థుల స్కాలర్షిప్స్ , ఫీజు రియంబర్స్మెంట్ కొరకు రాష్ట్ర వ్యాప్త పర్యటన చేయడం జరిగిందన్నారు. హైదరాబాదులో అన్ని రాజకీయ పార్టీలతోని సమావేశాలు నిర్వహించామని తెలిపారు.ఆ ఫలితమే ఈరోజు తెలంగాణలో బీసీలు ఆత్మగౌరవంతో సగర్వం గా తిరుగుతు న్నారని పర్శ హన్మాండ్లు పేర్కొన్నారు.ఈ మధ్యలో పుట్టగొడుగుల్లా కొన్ని సంఘాలు పుట్టుకొస్తు న్నాయని అటువంటి సంఘాలపై వ్యక్తుల పట్ల బీసీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత మూడు దశాబ్దాలుగా బీసీల హక్కులకై బీసీల రాజ్యాధికారం కొరకై




పోరాడుతున్న ఏకైక సంఘం తమ బీసీ సంక్షేమ సంఘమే అన్నారు. సిరిసిల్ల జిల్లాలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటయిందంటే బీసీ సంక్షేమ సంఘం కృషి అన్నారు. సిరిసిల్ల పట్టణంలో 39 వార్డుల కార్యవర్గం , జిల్లాలోని 13 మండలాల కార్యవర్గాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు పేర్కొన్నారు, సంఘం బలోపేతంలో భాగంగా జిల్లా కమిటీ సలహాదారుడిగా తోట్ల రాములు యాదవ్, అదేవిధంగా సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షుడిగా బచ్చు ప్రసాద్ లను నియమించినట్లు పర్శ హన్మాండ్లు పేర్కొన్నారు, ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కమలాకర్, నాయకులు తోట్ల రాములు యాదవ్, బచ్చు ప్రసాద్ ,తిరుపతి ,నల్ల శ్రీకాంత్, కొండా విజయ్, బోయిని శ్రీనివాస్, తడక శశికుమార్,శ్రీధర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విప్ ఆది కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత జూపల్లి రాజేశ్వరరావు


తంగళ్లపల్లి,జనవరి 1,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వరరావు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను వేములవాడలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విషెస్ తెలిపిన రాజేశ్వరరావుకు ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు బిటిఆర్ ఫౌండేషన్ బియ్యం పంపిణీ

ఇల్లంతకుంట , ప్రభాతవార్త :



మండలములోని అరెపల్లి గ్రామంలో మంద లచవ్వ సోమారంపేట గ్రామంలో సంకటి భీమయ్య , వెంకట్రావుపల్లి గ్రామంలో ములకల నరేష్ అకాల మరణం చెందగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రాతినిధులు అనగోని యాదగిరి గౌడ్, సొల్లు కనుకయ్య, దాసరి ఐలయ్య, సొల్లు శ్రీకాంత్, దాసరి హరీష్, గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డపులు,వెయ్యి గొంతుల సభ విజయవంతం చేయాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, వెయ్యి గొంతులు, లక్ష డప్పుల తో హైదరాబాదులో ఫిబ్రవరి 7న నిర్వహించే మహా కళా ప్రదర్శన కు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి కళాకారులు కదలి రావాలని ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం అధ్యక్షుడు రామంచ భారత్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళాకారుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రామంచ భరత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని, వారు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగ కళాకారులు, కవులు సహకరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అంబాల రాజేందర్ఎమ్మెస్ పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజమ్ వెంకటస్వామి, కళాకారులు తూండ్ల రాజయ్య, బర్ల తిరుపతి, పాల రాజేశం, పాల శంకర్, దంతనపల్లి ధర్మయ్య, అంబాల సతీష్, పుల్లూరి సాగర్ పాల్గొన్నారు

## జాతీయ బీసీ యువజన సంఘం మండల కమిటీ నియామకం

ఇల్లంతకుంట ,ప్రభాతవార్త:



జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ బుధవారం ఇల్లంత కుంట మండల కమిటీని నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇల్లంతకుంట మండల గౌరవ అధ్యక్షులుగా తిప్పారపు శ్రవణ్, అధ్యక్షులుగా కందికట్కూర్ గ్రామానికి చెందిన భూమల్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా రహీం ఖాన్ పేటకు చెందిన బత్తిని స్వామి, ప్రధాన కార్యదర్శిగా తిప్పారపు వంశీ, కార్యదర్శిగా చక్రాల కార్తీక్, సహాయ కార్యదర్శిగా ఇంద్ర సాయి గణేష్, కోశాధికారిగా కొమ్ముల శ్రీనివాస్ నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలం గౌరవ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్ , చందుర్తి , రుద్రంగి మండలాల గౌరవాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏసీ గూడ్స్ వాహనం బోల్తా

### - పలువురికి తీవ్రగాయాలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం కొదురుపాక చౌరస్తా వద్ద బుధవారం టాటా ఏసీ గూడ్స్ వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో వలస కూలీలకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం... గచ్చి రోల్ జిల్లా వెలుగురు గ్రామానికి చెందిన వలస కూలీలు బతుకు తెరువు కొరకు అలుగునూర్ లో నివాసం ఉంటున్నారు. బుధవారం వేములవాడ దైవ దర్శనానికి వెళుతున్న క్రమంలో బోయినిపల్లి మండలం కోదురుపాక చౌరస్తా వద్ద టాటా ఏసీ వాహనం అదుపు తప్పడంతో నలుగురికీ తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. 18 మంది మహిళలు, 9 మంది పురుషులు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. అందులో సూర్యకాంత్ బాన్, సమంత బాన్, లక్ష్మి మారుతి, కవిత సూర్య బాన్ లు తీవ్రంగా గాయపడ్డారని, వారిని స్థానికులు చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త :



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత,రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ అన్నారు . బుధవారం జిల్లా కేంద్రంలోని లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు.హెల్మెట్ ధరించండి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఇది తల గాయాలను నివారిస్తుందన్నారు కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీటు బెల్ట్లు ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో గాయాల తీవ్రతను తగ్గించుకోవడం జరుగుతుందన్నారు. అతివేగం నివారించండి వేగ పరిమితులను పాటించడం ద్వారా ప్రమాదాల అవకాశాలను తగ్గించవచ్చు అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరం మరియు చట్ట విరుద్ధం అన్నారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం దృష్టి మరల్చి ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మోటారు వాహన అధికారి జి. వంశీధర్ అసిస్టెంట్ మోటార్ వాహనాధికారి రజని. సిబ్బంది కానిస్టేబుల్ రమ్య,సౌమ్య, ప్రశాంత్, హోమ్ గార్డ్ ఎల్లేష్ లు పాలుగోన్నారు.

## బహ్మోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, జనవరి 1 ప్రభాతవార్త:

మండలంలోని నైన్ పాక శ్రీ సర్వతోభద్ర ఏకశిలా నా పాక ఆలయంలో ఈనెల 9 నుండి 11 వరకు వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాలు నిర్వహించబడడం జరుగుతుంద ని ఆలయ కమిటీ చైర్మన్ యాదండ్ల రాజయ్య తెలిపారు. ఈమేర కు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ 9న గణపతి పూజ, 10 న ఉత్తర ద్వార దర్శనం 1.30 నిమిషాలకు స్వామివారి ఎదుర్కోలు, లక్ష్మీనారాయణ కళ్యాణం జరుగుతుందని , అనంతరం జాతర , అన్నదానం సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 81శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా నుంచి డిసెంబర్ నెలలో 10,81,600 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 8,74,749 టన్నులతో 81శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు జిఎం బి.వెంకటయ్య తెలిపారు. బుధవారం జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 62,00,000 క్యూబిక్ మీటర్లకు గాను 52,16,209 క్యూబిక్ మీటర్లతో 84శాతం ఓవర్ బర్డెన్ వెలికి తీసినట్లు తెలిపారు. ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి 7,16,030 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. 2024-5 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 66,49,600 టన్నులకు గాను 63,36,826 టన్నులతో 95శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. రాబోయే మూడు నెలల్లో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ వినయ్ సాగర్ తదితరులున్నారు.



# ఆస్తుల పరిరక్షణలో అప్రమత్తతతో వ్యవహరించాలి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించాలని, క్రమశిక్షణ కలిగిన సెక్యూరిటీ సిబ్బంది ఇతర ఉద్యోగులకు ఆదర్శవంతంగా ఉండాలని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా సెక్యూరిటీ విభాగం డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద ఏరియా జిఎం బి.వెంకటయ్య సెక్యూరిటీ సిబ్బందితో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద కోల్ ట్రాన్స్‌పోర్టు, సిఎస్‌పిల వద్ద, ఓసిపి గనుల వద్ద సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా లేకపోతే దాని ప్రభావం ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై పడే అవకాశం ఉంటుందని అన్నారు. విధులకు వచ్చేటప్పుడు ఇంటి వద్ద నుంచి డ్యూటీ సమయానికంటే ముందుగానే బయలు దేరి విధులకు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, జమేదార్లు సంపత్, విజయ్ కుమార్, అబ్దుల్‌మజీద్, ఎస్అండ్‌పిసి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులున్నారు.



## రామగుండం సిపిని కలిసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి బంగ్లాస్ ఏరియాలో ఉన్న సిపి నివాసంలో ఎమ్మెల్యే కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాంతి భద్రతల గురించి మాట్లాడారు. శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు తీసుకునే చర్యల గురించి చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, కార్పొరేటర్లు ముస్తాఫా, కాల్వ లింగస్వామి, పక్రుద్దీన్, పాతపల్లి రవి కుమార్ తదితరులున్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

స్తుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో గల అభయాంజనేయ స్వామి దేవాలయంలోని అయ్యప్ప వీరిది లో బుధవారం అయ్యప్ప స్వాములకు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి పద్మ ప్రకాష్ రావు దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ గురు స్వామి సాయిరి పద్మ మహేందర్ ల ఆధ్వర్యంలో గురు స్వామి మిట్టపల్లి మురళి సమక్షంలో పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత 45 రోజులుగా నిత్య అన్నదాన ప్రసాదం కార్యక్రమం నేటికీ చివరి రోజున కావడంతో ప్రకాష్ రావు పెద్దన్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ఎస్ఎల్‌పి పదోన్నతి పత్రాల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3లో పని చేస్తున్న ఉద్యోగులకు కృషి భవన్‌లో ఎస్ఎల్‌పి పదోన్నతి పత్రాలను జిఎం బి.వెంకటయ్య బుధవారం అందజేశారు. ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న 56 మంది ఉద్యోగులకు ఈ సంవత్సరం సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ పదోన్నతులకు సంబంధించిన పత్రాలను ఇస్తున్నట్లు జిఎం బి.వెంకటయ్య తెలిపారు. ఆర్జీ 2 ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధిస్తూ యంత్రాల పని గంటలను పూర్తిగా వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, ఓసిపి 3 మెనేజర్ భారత్ కుమార్, సంక్షేమాధికారి రాజు, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్ తదితరులున్నారు.

## మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేను కలిసి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుడం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను బిఆర్ఎస్ రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిరణ్, నాయ కులు బదావత్ సారయ్య నాయక్, మాచర్ల నరేష్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## పాత పద్ధతిలోనే పని వేళలు కొనసాగించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పాత పద్ధతిలోనే సింగరేణిలో పని వేళలు కొనసాగించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో ఆయన గని ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్, గని మెనేజర్ ఉదయ్ హరిజన్‌లకు కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు ఎం.ప్రభాకర్ రెడ్డి, ఆనంద్, సంజీవయ్య, కనక సేనా రెడ్డి, బాలాంకూస్, రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, సాంబయ్య, వెంకటస్వామి తదితరులున్నారు.

## పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఎస్ఎల్‌పి ఉత్తర్వులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్‌మెంట్‌లలో పదోన్నతి పొందిన ఉద్యోగులకు జిఎం డి.లలిత్ కుమార్ ఎస్ఎల్‌పి ఉత్తర్వులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆర్జీ 1ఏరియాలో సీనియారిటీ ప్రకారం ఉన్న ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందని, ఇందులో జిడికె 1, 3వ గని నుంచి 29 మందికి, జిడికె 2, 2ఎ గని నుంచి 56 మందికి, జిడికె 11వ గని నుంచి 54 మందికి, ఓసిపి 5 నుంచి 17 మందికి, ఏరియా వర్క్‌షాప్ నుంచి 17 మందికి, వివిధ డిపార్ట్‌మెంట్‌లలో నుంచి 11 మందికి మొత్తంగా 182 మందికి ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఏజంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

## ఆర్ఎంపి డాక్టర్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 వర్క్‌షాప్‌లో ఎలక్ట్రిషన్ హెల్పర్‌గా పని చేస్తున్న మంతెన వెంకటేష్ అనే కార్మికుడు ప్రమాదవశాత్తు కరెంట్ పోల్ పై నుంచి పడి అపస్మారక స్థితిలో ఉన్న సమయంలో సిపిఆర్ చేసిన పునర్జీవనం అందించిన 44వ డివిజన్ జవహార్ నగర్‌కు చెందిన ఆర్ఎంపి డాక్టర్ అన్వర్‌ను మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు




కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:
36వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు జనవరి 01 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా ఉప రవాణా శాఖ కమీషనర్ పురుషోత్తం తెలిపారు. అందులో భాగంగా బుధవారం కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ ముందు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదాల బారిన పడటానికి ప్రధాన కారణం అని వివరించారు. రోడ్డు భద్రతపై ఆర్టీసీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, పాదచారులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఎంవిఐలు శ్రీకాంత్ చక్రవర్తి, రవి కుమార్ తో పాటు సిబ్బంది, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు ట్రాఫిక్ సిఐ, ఎన్జీవో లు పాల్గొన్నారు.



## కరీంనగర్ రూరల్ ఎసిపిగా శుభం ప్రకాష్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ కమిషనరేట్ లోని రూరల్ డివిజన్ ఏసీపీ గా, ఏ.ఎస్.పి. శుభం ప్రకాష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహారాష్ట్ర, వార్ధ జిల్లాకి చెందిన శుభం ప్రకాష్ ఐ.ఐ.టి. ఖరగ్ పూర్ నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజనీరింగ్ పట్టా పొందారు. 2022 బ్యాచ్ తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ గా ఎంపికయ్యారు. గ్రేహౌండ్స్ అస్సాల్ట్ కమాండర్ గా విధులు నిర్వహించిన ఆయన గడిచిన సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐపీఎస్ లకు కేటాయించిన పోస్టింగుల్లో కరీంనగర్ రూరల్ ఏసీపీ గా కేటాయించబడ్డారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఎస్ హెచ్ఓలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సమావేశమయ్యారు. నేరాలపై చర్చించారు.

## సిఎంకు శుభాకాంక్షలు తెలిపిన సుడా ఛైర్మెన్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఇంటివద్ద కలిసి బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని పలు అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు నరేందర్ రెడ్డి వెల్లడించారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

మానకొండూర్ ప్రభాతవార్త : మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన మొగిలిపాక తిరుపతి గౌడ్ అనే గీత కార్మికుడు ప్రమాదవశత్తు ఈత చెట్టు పై నుండి కింద పడడంతో బుధవారం తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రైవేట్ వాహనం లో చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలించారు. తీవ్ర గాయాలైన తిరుపతి గౌడ్ ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ కోరారు.



## జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



మానకొండూర్, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాళ్ల పెల్లి శేఖర్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని నవీన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర వీరస్వామి గౌడ్, గుర్రం కిరణ్ గౌడ్, పిండి సందీప్ , గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన గట్టు బాబు

తిమ్మాపూర్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన పోలవేణి గట్టు బాబు ఇటీవల సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపల్లిలో కారు ప్రమాదం జరుగగా ఒకరు మృతిచెందగా ముగ్గురు కరీంనగర్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా శనివారం అత్యవసర చికిత్స నిమిత్తం గట్టు బాబును హైదరాబాద్ లోని హాస్పిటల్ కు తరలించారు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారని డాక్టర్లు తెలిపారు.



## శక్తి సదన్‌కు చేరిన మతిస్థిమితం లేని మహిళ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ త్రీటౌన్ సిఐ సహకారంతో శక్తి సదన్ లో మతిస్థిమితం లేని మహిళ ను బుధవారం చేర్చినట్లు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ తెలిపారు.. గత నాలుగైదు రోజులుగా కిసాన్ నగర్ లోని మైత్రి కన్వెన్షన్ ఎదురుగా మతిస్థిమితం లేని మహిళ సంచరిస్తూ ఉండగా గమనించి కరీంనగర్ త్రీ టౌన్ సిఐ వివరాలు తెలియజేశానని చెప్పారు. సిఐ సహకారంతో అశోక్ నగర్ లో గత 20 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న శక్తి సదన్ లో మతిస్థిమితం లేని మహిళను చేర్పించడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా సోమిడి వేణు ప్రసాద్ త్రీ టౌన్ సిఐ, అరుంధతి నగర్ కాలని వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా తుమ్మనపల్లి శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, ప్రభాతవార్త: తిమ్మాపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మహాత్మా నగర్ లోని దివ్యాంగుల పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు చేత కేక్ కట్ చేయించి, పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. తదనంతరం పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీనివాసరావు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు రామకృష్ణ కాలనీలో కాంగ్రెస్ నాయకులు దావు సంపత్ రెడ్డితో కలిసి బర్త్ డే కేక్ కట్ చేశారు. శీనన్న యువసేన ఆధ్వర్యంలో.. తుమ్మనపల్లి శీనన్న యువసేన ఆధ్వర్యంలో మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో వేడుకలు నిర్వహించి, స్థానిక అంగన్వాడీ పాఠశాల యువసేన సభ్యులు సందీప్, రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు, టై, బెల్టులు అందజేశారు. తమ్మనవేణి అంజి యాదవ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ పంపిణీ చేశారు. పెద్దపల్లి జిల్లాలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, కేడీసీసీబీ డైరెక్టర్ అలువాల కోటి, బెజ్జంకి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పులి కృష్ణ, సీనియర్ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, సిరిగినేని కొండాల్ రావు, మాచర్ల అంజయ్య, కుంట రాజేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సమద్, నాయకులు తమ్మనవేని రాజు, ఎండీ నిస్సార్, సాగర్, గుంటి మధుకర్, రావుల కృష్ణ, తాళ్ల పెల్లి కిరణ్, పొట్ట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల మహా పడిపూజ మహోత్సవం



శంకరపట్నం. ప్రభాతవార్త: మండలంలోని కేశవపట్నం గ్రామం లో బుధవారం అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన తణుకు ప్రభాకర్ ఇంటి వద్ద మధ్యాహ్నం (మహాభిక్ష) అన్నదానం అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో . ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి అయ్యప్ప పడిపూజ.. అన్నదాతలకు అంకితం..

**ఆధ్యాత్మికత వల్ల.. జీవనశైలిలో మార్పులు రావాలి.,. బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ.**


*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*





అపరశబరిమలైగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో డిసెంబర్31 మంగళవారం రాత్రి ప్రముఖ జ్యోతిష్యపండితులు, సద్గురు ట్రస్ట్ చైర్మన్ బ్రహ్మశ్రీ చంద్రమౌళి వేంకటేష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. శబరిమలై ఆలయంలో సంవత్సరానికి ఒకరోజు పూజలు నిర్వహించే వెంకేటేష్ శర్మ చేతుల మీదుగా 18వ సారి శబరి యాత్ర చేస్తున్న ఎనిమండ్ల రాజేంద్రప్రసాద్ గురుస్వామి ఏర్పాటు చేసుకున్న ఈ కార్యక్రమానికి జమ్మికుంట అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ఆలయ ప్రధాన తంత్రి గుడవర్తి శ్రీనివాసశర్మ, మేల్ తంత్రి ప్రేమ్ శర మ్రల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణాన్ని సప్త వర్ణ పుష్పాలతో, విద్యుత్ దీపాలతో దేదివ్యమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడానికి అధిక సంఖ్యలో మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, సివిల్ స్వాములు వందలాది మంది మహిళలు మహా పడిపూజ కార్యక్రమానికి తరలివచ్చారు. బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ తనదైన కేరళ తాంత్రిక పూజ పద్ధతిలో నాలుగు గంటల పాటు అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. గణపతిపూజ, కళశపూజ, అయ్యప్ప స్వామికి అష్టభిషేకాలు, పావన పదునెట్టంటికడికి శాస్త్రోక్తంగా మెట్లపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశేశంగా తరలివచ్చిన అయ్యప్ప భక్తులను ఉద్దేశించి వెంకటేష్ శర్మ మాట్లాడుతూ మానవ జీవితంలో అధ్యాత్మికత ఒక భాగంగా అలవరుచుకోవాలని ఆయన సూచించారు. అధ్యాత్మికత సంపద కల్గి ఉన్న వ్యక్తి తన తోటి వారిని గౌరవంగా, ప్రేమతో మసులుకుంటారని, తన జీవన ఆహారపు ఆలవాట్లలలో సాత్వికమైనటువంటి ఆహారపు అలవాట్ల, తన ఆరోగ్యాన్ని తాను అలవర్చుకుంటారని ఆయన అన్నారు. వారానికి ఒక రోజైన మీకు నిచ్చిన భగవంతుని ఆలయానికి వెళ్లి అరగంట పాటు ప్రశాంతమైన నిశ్చల మనస్సుతో కాలం గడపాలని అన్నారు. సర్వమానవాళికి, జీవరాసులకు అహరి న్నశలు మట్టిలో కష్టించి పనిచేసే రైతన్నల కష్టంవల్లనే ఈ పండ్లు, ఫలాలు ఆహార ధాన్యాలు భగవంతుని పూజకు వినియోగిస్తున్న సప్తవర్ణాల పుష్పాలు రైతుల శ్రమఫలితమని, ఆందుకే లోక కళాణార్థం 2025 ఆంగ్ల కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, ఈ అయ్యప్ప పడిపూజను అన్నదాతకు అంకితం ఇస్తున్నట్లు బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ ప్రకటించడంతో సర్వత్ర ఆలయ ప్రాంగణం భక్తుల చప్పట్లతో బాణసంచా బీకర శబ్దాలతో పడి నిమిషాల పాటు స్వామియే శరణం అయ్యప్ప .. హరిహర శుతనే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషతో దిక్కులు పిక్కటిల్లిపోయాయి. మహాపడిపూజ అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ వారాహి మాత ఆలయ నిర్మాణానికి విజ్ఞప్తి చేయగా, అప్పటికప్పుడు వెంకటేష్ శర్మ గురుస్వామి భక్తుల నుండి అమ్మవారి మూల విగ్రహంతో పాటు సుమారు 25లక్షల రూపాయలు భక్తుల నుండి హామీల రూపేన స్వీకరించారు. అనంతరం 12గంటలకు పావున పదునెట్టంబడి మెట్లపై సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్రప్రసాద్ గురుస్వామి చేతుల మీదుగా పడి ముట్టించారు. ఈ క్షణంలో ఆశేశంగా తరలివచ్చిన మహిళ భక్తులు వారి చేతలలోని హారతి బిల్లలను వారి చేతుల్లో వెలిగించి, స్వామికి హారతి చూపించారు. విశేషంగా జరిగిన ఈ మహాపడిపూజ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు బచ్చు భాస్కర్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారయణ రావు, ఇల్లందకుంట రాములోరి దేవస్థానం మాజీ చైర్మన్ కంకణాల సురేందర్ రెడ్డి, జుగురు సదానందం, సాయిని రవిలతో పాటు గురుస్వాములు దండె ఎల్లారెడ్డి గురుస్వామి, సామాల ప్రతాప్‌రెడ్డి గురుస్వామి, మామిడాల మనోహర్‌గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, మధు గురుస్వామి, మురళి గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, చిని న్నంటి వెంకట్ రెడ్డి గురుస్వామి, ఒడాల శ్రీధర్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామిలతో పాటు వందలాది మంది స్వాములు, సివిల్ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## షటిల్, వాలీబాల్ కోర్టు ప్రారంభం

*వీణవంక, ప్రభాత వార్త:*



శ్రీ హరి క్షేత్రం పోషక సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఆఫీస్, వాలీబాల్ అండ్ షటిల్ కోర్టును ప్రారంభించడం జరిగింది. వీణవంక మండలం నర్సింగాపూర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షటిల్, వాలీబాల్ కోర్టును కూడా ట్రస్ట్ కార్యనిర్వహకులచే ప్రారంభించడం జరిగింది. ట్రస్ట్ కార్యనిర్వహకులు మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ఉద్దేశం గ్రామానికి సంబంధించిన విద్యా, వైద్యము, వ్యవసాయం, గ్రామాభివృద్ధికి మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని కోరారు. బుధవారం ఈ ట్రస్ట్ గ్రామంలో యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా అలాగే గ్రామంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహకారాలు అందజేయాలని ఉద్దేశంతో ఈ ట్రస్ట్ ను స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ ట్రస్ట్ ఆఫీసుకు ట్రస్ట్ సభ్యులు గంట సమ్మిరెడ్డి కంప్యూటర్ ఇచ్చారు. చింతల కోమల్ రెడ్డి, మదుగురి తిరుపతి రెడ్డి లు ప్రింటర్, లామినేషన్ మిషన్, సింగిరెడ్డి వేణు రెడ్డి, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి కంప్యూటర్ టేబుల్, చైర్ అందజేయడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట సమ్మిరెడ్డి, ఎస్ఐ గూటం శివప్రసాద్, ఎస్ఐ బొంకురి ఓంకార్ యాదవ్, డాక్టర్ కట్కూరి దేవేందర్ రెడ్డి, పత్తి దేవేందర్ రెడ్డి, గూటం సమ్మిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చింతల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంగల కోమల్ రెడ్డి, కొమ్మిడి వెంకట్ రెడ్డి, కర్ర సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ దాసరపు శ్రీనివాస్, చింతల నరసింహారెడ్డి, కట్కూరు అనంతరెడ్డి, సింగిరెడ్డి సంజీవరెడ్డి, చింతల చంద్రారెడ్డి, బొంకూరి రాజయ్య, సింగిరెడ్డి అనిత, డాక్టర్ కొక్కుల సమ్మయ్య, సబ్బని శ్యామ్, తోడేటి శ్రీనివాస్, దాసరపు గురవయ్య, తణుకు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా.. మద్యం త్రాగడంపై.. పోలీసుల నిఘా.. శభాష్

## జిల్లాలో గతం కంటే తగ్గిన మద్యం అమ్మకాలు

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



ప్రతియేట కొత్త సంవత్సర వేడుకల్లో కరీంనగర్ పాత జిల్లా పరిధిలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, అర్ధరాత్రి బైకులో స్వైర విహారం చేయడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ సంవత్సరం రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికరుల ఆదేశాల మేరకు కరీంనగర్ పాత జిల్లా పరిధిలో పోలీస్ ఉన్నతాధికారులు, వారి సిబ్బంది మద్యం, గంజాయి ఇతర మాదక ద్రవ్యాల సరఫరాపై రైల్వేస్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్‌లు, సినిమా హాల్‌లు ఇతర ప్రదాన కూడళ్లలో పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేయడం, మద్యం అమ్మకాలు, త్రాగుడుపై యువతకు అనేక సందేశాత్మకంగ సూచనలు చేయడంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి కొత్త సంవత్సర వేడుకల్లో ఈ సారి పోలీసుల కృషి ఫలించింది. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 మంగళవారం రోజున 7కోట్ల 52లక్షల విలువ చేసే మద్యం అమ్మకాలు జరిగాయి. గత యడాది డిసెంబర్ 2023 నెలలో జిల్లా వ్యాప్తంగా 133 కోట్ల 78లక్షల విలువ చేసే మద్యం అమ్మకాలు జరుగగా, 2024 డిసెంబర్ నెలలో 31 నాటికి 126 కోట్ల విలువ చేసే మద్యం విక్రయాలు జరిగినట్లు కరీంనగర్ ఐఎల్‌డిపో అధికారులు వెల్లడిస్తున్నారు. డిసెంబర్ 30న 24కోట్ల 5లక్షల మద్యం అమ్మగా, 31న 14కోట్ల 5లక్షల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఐఎంఎల్ డిపో అధికారులు వెల్లడించారు. మద్యం, మత్తు పదార్థాల సేవించి యువత వాహానాలు నడుపుతూ ప్రమాదాలకు గురికాకుండా పోలీస్ యంత్రాంగం చేసిన కృషి వారి నిఘా ఈసారి సత్ఫలితాలనిచ్చిందని సర్వత్ర ప్రజలు చర్చించుకుంటున్నారు.

## భీమా కోరేగావ్ మృతులకు నివాళులు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



మహారాష్ట్రలోని భీమా కోరేగావ్ లో పీష్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహార్ మృతులకు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు నాయకులు నివాళులు అర్పించారు. భీమా నది ఒడ్డున జరిగిన యుద్ధంలో 12 మంది మృతి చెందారని, మృతి చెందిన ముహర్లకు బ్రిటిష్ ప్రభుత్వం స్మారక స్థూపం నిర్మించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సొల్లు బాబు, పాక సతీష్, పసుల స్వామి, సందేల వెంకన్న, చౌడమల్ల నరేష్, కోడం నరిసింగం, ఆకునూరి అచ్యుత్, సాగర్, కోటీశ్వర్ రావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ పై ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ పై ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ పార్టీ మౌనం ఎందుకు వహిస్తుందని పలువురు బీసీ నాయకులు ప్రశ్నించారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో బీసీ నాయకులు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు సాధనకై బీసీ మహాసభ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జనవరి మూడో తేదీన జరగనున్న ఈ సభకు పార్టీలకతీతంగా బీసీలు కదలి రావాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్ళినట్లయితే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. సమగ్ర కులగణన సర్వే ప్రకారం బీసీ లు 60 శాతం ఉన్నందున స్థానిక సంస్థల్లో బీసీలకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీని అమలుపరచాలనే లక్ష్యంతో బీసీ మహాసభ నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపరచలేని పక్షంలో బీసీ మహాసభ ద్వారా జాగృతమై కాంగ్రెస్ పార్టీ పై బీసీలందరం ఏకమై బీసీ ల యుద్ధం ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు నిమ్మటూరి సాయికృష్ణ, నాయకులు తులసి లక్ష్మణమూర్తి, చిలుకమారి శ్రీనివాస్, గడ్డం రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మె బాటలో కస్తూర్బా టీచర్లు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలోని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం చేపట్టిన నిరసన ప్రభావం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థుల చదువు పై తీవ్ర ప్రభావం పడుతుంది. కెజిబివి పాఠశాలలో తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సిబ్బంది గత 23 రోజులుగా నిరసనలు చేస్తుండటంతో విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడింది. ఫలితంగా విద్యార్థులను పర్యవేక్షించడానికి ఒకరిద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పాఠశాలలకు హాజరు అవుతున్నారు. మిగిలిన ఉపాధ్యాయ సిబ్బంది నిరసనలో పాల్గొంటున్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం స్పందించక పోవడంతో ఉద్యోగుల నిరసనల కారణంగా విద్యార్థుల తరగతుల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారి విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే టీచర్లను పాఠశాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భక్తి పరవశమై నిష్టగా అయ్యప్పస్వాముల ఇరుముళ్ళు

## -శరణుఘోశులతో మారుమ్రోగిన శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం

*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీదర్మశాస్త్ర పీఠం అయ్యప్ప మాలధారణదారణ స్వాముల ఇరుముళ్ళ కార్యక్రమం భక్తిశ్రద్దలతో కనుల పండువగా నిర్వహించారు. బుధవారం స్థానిక శ్రీగోదాదేవి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీధర్మశాస్త్రపీఠం ఆద్వర్యంలో ఏర్పాటు చేసుకున్న పీఠం వద్ద తెల్లవారుజామునే స్వాములు అయ్యప్పకు నిష్టగా పూజలు నిర్వహించారు. అనంతరం కమలాపురం గురుస్వామి రాంబాబుస్వామి, శ్రీధర్మశాస్త్రపీఠం గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, ఆద్వర్యంలో స్థానిక గురుస్వాములతో కలిసి అయ్యప్ప మాలధారణ స్వాములకు, గురుస్వాములకు స్వామియే శరణమయ్యప్ప అంటు శరణుఘోశుల స్మరణాల నడుమ భక్తి పరవశంతో ఇరుముళ్ళ కార్యక్రమం భక్తిగా నిర్వహించారు. శ్రీధర్మశాస్త్రపీఠం ఆద్వర్యంలో అయ్యప్ప మాలధారణ ధరించిన 12మంది కన్నె స్వాములు, గురుస్వాములు, ఇతరస్వాములు మొత్తం 38మందిస్వాములు ఆలయంలో పీఠం ఏర్పాటు చేసుకొని నిత్యం సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమ సమయాలలో,



మద్యాహ్నం బిక్షకు ముందు చన్నీటి స్నానాలు ఆచరించి, సాత్విక ఆహారం తీసుకుంటు 41రోజులు కఠిన నియమాలు పాటిస్తు నిష్టతో పూజలు నిర్వహించడం జరిగింది. చేసిన దీక్ష శబరమల అయ్యప్ప స్వామి దర్శించుకొని మొక్కులు సమర్పించుకొనుటకు సంబందిత ఇరుముళ్ళు వేసుకొని అయ్యప్ప సన్నిదానంలోని పంబానదిలో స్నానాలు ఆచరించి పదునెట్టాంబడి ఎక్కి మణికంఠను దర్శించుకొని ఇరుముడి సమర్పించుకోవడం జరుగుతుంది. ఇరుముడి ధరించిన గురుస్వాములు, అయ్యప్ప స్వాములను తమ బందువులు, భక్తులు దండలు వేసి మొక్కుకోవడం, స్వాముల, భక్తులు స్మరించిన అయ్యప్ప శరణాలతో లక్ష్మీనారాయణస్వామి ఆలయ ఆవరణమంతా మారుమ్రోగింది. స్వాములు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం ప్రతియేటా లాగే 18వపడి వేసిన గురుస్వామి వల్లపుదాసు వెంకటేశ్వర్లు స్వామి సునిత దంపతులు స్వాములకు బిక్షప్రసాదం ఏర్పాటు చేశారు. స్వాములు ఇరుముళ్ళు ముగించుకుని శబరిమలైకి పయనమయి స్వామియే శరణమయ్యప్ప అంటు ఇరుముళ్ళు నెత్తినబూని నడకన నగరసంకీర్తన చేస్తు శివాలయంలో శివుడిని దర్శించుకొని బొడ్రాయితల్లిని దర్శించుకొని మెయిన్ బజార్, నెహ్రుసెంటర్ మీదుగా ఊరుచివరకు చేరుకొని దర్గావద్ద దర్శించుకుని టెంకాయలు కొట్టి శబరిమలై బయలుదేరారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ స్వామి, తోడేటి విజయరాముడుస్వామి, తానం కొండల్‌రెడ్డిస్వామి, వీరబత్తిని రాముస్వామి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, తాళ్ళూరి రవీందర్‌స్వామి, బాణోత్‌రమేష్‌స్వామి, గద, కత్తి, గంట, కన్నె స్వాములు పసుపులేటి రమేష్‌స్వామి, గంగావత్ అరుణ్‌స్వామి, ధశరథ్‌స్వామి, బిక్షపతిస్వామి, మండాశ్రీనుస్వామి, పల్లానర్సయ్య స్వామి, మహేష్‌స్వామి, తాళ్ళపల్లి రోహిత్‌స్వామి, మల్లిఖార్జున్‌స్వామి, సాయికిరణ్‌స్వామి, అక్కిఉపేందర్‌స్వామి, అభిరాంస్వామి, భక్తులు జయశంకర్, సంతోష్, శ్రీకాంత్, మనోజ్‌కుమార్, ఉమేష్, బందువులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్షలో సకల శుభాలు

*నర్సింహులపేట,జనవరి 1, ప్రభాతవార్త*



అయ్యప్పదీక్ష కఠోరమైందని,అయ్యప్ప దీక్షతో సకల శుభాలు కలుగుతాయని,ఆరోగ్యంగా ఉంటారని శ్రీరాజరాజేశ్వర ప్రసన్నాంజనేయ దేవాలయ ప్రధాన అర్చకులు గురుస్వామి దేవేంద్రశర్మ అన్నారు.ఆయన ఆధ్వర్యంలో ఇరుముడులను కట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...అయ్యప్ప దీక్షతో సకల శుభాలతోపాటు 18మెట్లకు పూజలు నిర్వహిస్తే దోషాలు తొలగుతాయన్నారు.అనంతరం అయ్యప్పలను శబరిమలై యాత్రకు సాగనంపారు.

## అన్నధాతకు అండగా ప్రధాని మోడీ

*నర్సింహులపేట,జనవరి 1, ప్రభాతవార్త*



అన్నధాతలకు అండగా ప్రధానమంత్రి మోడీ నిలుస్తున్నారని,నూతన సంవత్సర కానుకగా పంట సహాయం పెంచుతున్నట్లు ప్రకటించడం పట్ల తెలంగాణ రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందని బిజేపి రాష్ట్ర నాయకులు,ధార్మికసెల్ కన్వీనర్ అన్నావజ్జల సూర్యాప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎంపి కవిత జన్మధిన వేడుక

*నర్సింహులపేట,జనవరి 1, ప్రభాతవార్త*



మహబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఎంపి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత జన్మధిన వేడుకలు మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి సంబురాలు నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మైదం దేవేందర్ మాట్లాడుతూ.. కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెలకుర్తి సత్తిరెడ్డి,రామన్నగూడెం మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య, జయపురం మాజీ సర్పంచ్ మందుల యాకయ్య,బాసు తండ మాజీ సర్పంచ్ సురేష్,సలుగు వెంకటేశ్వర్లు,మండల యూత్ అద్యక్షులు రమేష్,సురేష్,తలారి గౌడ్,పటేల్ రామన్న,మంద వెంకన్న, రామకృష్ణ, వీరారెడ్డి,సతీష్,రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*భూపాలపల్లి క్రైమ్, జనవరి 1, ప్రభాతవార్త :*



భూపాలపల్లి మున్సిపాలిటీ లోని శాంతినగర్లో మంగళవారం అర్ధరాత్రి గాజుల వెంకటయ్య అనే వ్యక్తిని బాంబుల గడ్డ కు చెందిన చంటి శ్రీకాంత్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం తో అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా బండి నడిపి ఒకరి మృతికి కారణమయ్యాడు.. భూపాలపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 31 12 2024 రోజున రాత్రి 7:30 గంటల సమయంలో గణేష్ చౌక్ నుండి శాంతినగర్కు కిరాణం షాపుకు వెళ్లి గాజుల వెంకటయ్య అనే వ్యక్తి తన ఇంటికి వెళ్తుండగా బాంబుల గడ్డ కు చెందిన చంటి శ్రీకాంత్ అనే వ్యక్తి తన టు వీలర్ వాహనము తో వెనుక నుండి ఢీకొట్టడంతో గాజుల వెంకటయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి, చికిత్స నిమిత్తం వరంగల్ ఏంజెల్ తరలించగా మంగళవారం చికిత్స పొందుతూ సాయంత్రం చనిపోయాడని మృతిని భార్య గాజుల ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని భూపాలపల్లి సిఐ నరేష్ గౌడ్ తెలిపారు.

## జావీద్‌కు ఆర్థికసాయం అందించిన కేయూ కామర్స్అధ్యాపకులు

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :*



కేయూలో కామర్స్ బోధిస్తున్న అధ్యాపకులు ఐకమత్యంతో "ఒకరికోసం అందరూ అందరి కోసం ఒకరు" అనే సంకల్పంతో ఇటీవలి కాలంలో నర్సంపేటలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో కామర్స్ బోధిస్తున్న అధ్యాపకుడు ఎండి.జావీదు దురదృష్టవశాత్తు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. వైద్యఖర్చులు ఎక్కువైనందున వారి కుటుంబం ఇబ్బందిపడే పరిస్థితి ఎదురైంది. వారిని కాపాడుకునేందుకు కేయూలో కామర్స్ బోధిస్తున్న అధ్యాపకులు ఐకమత్యంగా ఏర్పడి రూ.35వేలు ఆర్థికసాయం వారి కుటుంబానికి బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ పెండ్యాల సురేష్, డాక్టర్ ఎన్.సంజీవ, నాగరాజు సహదేవ్, అశోక్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపల్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :*



ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు, విద్యార్థులకు సిబ్బందికి 2025 -26నూతన ఆంగ్లసంవత్సరాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన సంవత్సరకాలంగా కళాశాలలో విద్యా, సామాజిక ,ఆర్థిక, సంస్కృతిక, క్రీడ విభాగాలలో ఎంతో పురాభివృద్ధి సాధించామని నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించడానికి అందరి సహకారంతో ముందుకు పోనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రతిఒక్కరు అభివృద్ధి పథంలోనికి పయనించాలని ఆమెకోరారు.

## మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కలిసిన నాయకులు

*నర్సింహులపేట,జనవరి 1, ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌ను ఉగ్గంపల్లిలోని ఆయన స్వగ్రామంలో బుధవారం మండల బిఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,నెలకూర్తి సత్తిరెడ్డి,రామన్నగూడెం మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య,జయపురం మాజీ సర్పంచ్ మందుల యాకయ్య,బాసు తండ మాజీ సర్పంచ్ సురేష్,సలుగు వెంకటేశ్వర్లు,మండల యూత్ అద్యక్షులు సురేష్,తలారి గౌడ్,పటేల్ రామన్న,మారపండు వీరన్న పాల్గొన్నారు.

**చిన్నగూడూరులో......:**

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్‌కు నూతన సంవత్సరం సంధర్భంగా వారి స్వగ్రామం ఉగ్గంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి జన్మదిన వేడుకలు

**చిన్నగూడూరు,జనవరి 1,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ మాజీ ఎంపి మాలోతు కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ నేతలు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షులు మంగపతిరావు, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, గ్రామపార్టీ అద్యక్షుడు గండి ఉప్పలయ్య, మల్లయ్య, శ్రీరాములు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బాదావత్ సురేష్, శ్రీను, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మద్దుట్ల మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా రవి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల గ్రామ మున్నూరు కాపు సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించగా, అధ్యక్షునిగా పోతాని రవి ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు, అంతేకాకుండా, ఉపాధ్యక్షులుగా తోట వెంకటేశం, కార్యదర్శిగా బాసెట్టి రవీందర్, కోశాధికారిగా పెంచాలా సంతోష్, తోపాటు కార్యవర్గ సభ్యులుగా సంకుర్తి మల్లేశం , పోతాని నచ్చరెడ్డి, తోట ర్నాజ, పోతాని వెంకటి ఎన్నికైనట్లు అధ్యక్షులు రవి తెలిపారు

## అక్షయ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను కార్మిక శాఖ అధికారి ఎండి రఫీ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలండర్ ప్రతి వ్యక్తికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు మన దినచర్య రూపొందించుకోవడానికి ముఖ్యమైన తేదీలు పండగలు తదితర విషయాలు క్షుణ్ణంగా క్యాలెండర్లో ఉంటాయని తెలిపారు విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యారంగంలో రాణించాలని సూచించారు గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మిడి శ్రీమతి ఉపాధ్యాయ సిబ్బంది పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

## సేవాదళ్ సభ్యులకు ఘనంగా సన్మానం



చొప్పదండి ప్రభాతవార్త చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులను హనుమాన్ భజన మండలి సభ్యులను నంబూద్రి అగ్ని గుండాల అయ్యప్పస్వామి ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు ఈ మేరకు కటికనపల్లి గ్రామంలో నిర్వహించిన మహా పడిపూజలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ వారి సేవలను అందించగా హనుమాన్ బజరంగ్ మండలి సభ్యులు చీకట్లో లచ్చయ్య పాటలు పాడి అందరిని భక్తితో ఆకట్టుకున్నారు ఈ నేపథ్యంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృంద నాయకురాలు దండే రమాదేవి, హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట లచ్చయ్యను తదితరులను ఆయన సన్మానించారు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండి సేవ చేయడం హర్షనీయమని అన్నారు

## నూతన మండల అధ్యక్ష అభిప్రాయ సేకరణ

చింతపల్లి,జనవరి1,ప్రభాతవార్త:

బిజెపి నూతన మండల అధ్యక్షుని ఎన్నికల అభిప్రాయ సేకరణ మండలం లోని బూత్ అధ్యక్షులు,బిజెపి క్రియాశీల సభ్యులతో గురువారం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు మహేష్‌గౌడ్,కట్ట సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన బిజెపి మండలంలోని బూత్ అధ్యక్షులు ,బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం ఏర్పాటు చేయబడు తుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్నిక కొరకు అభిప్రాయ సేకరణ చేస్తారని తెలిపారు.ఈ సమావేశానికి మండలం లోని బూతు అధ్యక్షులు,బిజెపి క్రియాశీల సభ్యుల నుండి అభిప్రాయ సేకరణ, సూచన ఉన్న ప్రతి ఒక్కరూ హాజరై తమ అభిప్రాయాలను తెలియజేసి నూతన అధ్యక్షుని ఎన్నికకు సహకరించాగలరని కోరారు.

## అయ్యప్ప స్వాములతో భిక్ష చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర.. ప్రభాతవార్త



గంగాధర మండల కేంద్రంలోని గట్టు బోత్కూర్ గ్రామంలో రోమాల రమేష్ మాజీ సర్పంచ్ అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసినారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్వాములతో భిక్ష చేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్ గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాస బుచ్చన్న ఎక్స్ వైస్ ఎంపీపీ కంకణాల రాజగోపాల్ రెడ్డి పడితే పెల్లి కిషన్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వంశీ నాయకులు పాల్గొన్నారు

## చెర్వుగట్టులో స్వామి వారిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త



తెలంగాణలోని ప్రసిద్ధ శైవక్షేత్రం నల్లగొడంకే తలమానికమైన తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ దంపతులు ఇలా త్రిపాఠి, భవేష్ మిశ్రాలు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అధికారులు అర్చక బృందం కలెక్టర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకని పూజలు నిర్వహించారు.జిల్లా సబ్‌జడ్జిలు దప్తి, తేజ్ కార్తీక్ సీనియర్ జడ్జీలు కూడా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ మర్యాదరలతో అధికారులు అర్చకులు స్వాగతం పలికారు.నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని వారు ఆకాంక్షించారు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలతో నూతన సంవత్సర వేడుకలు

చండూరు,జనవరి1,ప్రభాతవార్త:



ఆనందోత్సవాల మద్య బుధవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు చండూరు వాకర్స్ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొరిమి ఓంకారం, అబ్బనబోయిన అంజయ్య, బోయపల్లి రాములు,బొడ్డు ముత్తయ్య,కర్నాటి వెంకటేశం,నారబత్తుల విశ్వనాథం,మాదగోని ఆంజనేయులు,గంట శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కొండగట్టు అంజన్న ఆలయానికి వీఐపీల తాకిడి

న్యూ ఇయర్ సందర్భంగా అంజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ



**మల్యాల, ప్రభాతవార్త** న్యూ ఇయర్ సందర్భంగా బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి సన్నిధి కి భక్తులతో పాటు, వీఐపీల తాకిడి పెరిగింది, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నేత ,ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం లు శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి వేర్వేరుగా రాగా, వారికి ఆలయ అధికారులు,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి కారు, ఆలయంలో శ్రీ స్వామివారితో పాటు అనుబంధ ఆలయాలలో శ్రీ స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆశీర్వాద మండపం వద్ద స్వామివారి శేష వస్త్ర తో సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందించారు, కార్యక్రమంలో ఆలయ ఏ ఈవో అంజయ్య, సూపరిండెంట్లు హరిహరనాథ్ అశోక్ తో పాటు కాంగ్రెస్కు చెందిన ఆదిరెడ్డి, శంకర్ గౌడ్, తిరుపతి శ్రీనివాస్ గౌడ్ సంజీవ్ అనిల్ పాల్గొన్నారు

## సింగిల్ విండో క్యాలెండర్ ను ఆవిష్కరించిన చైర్మన్

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను సింగిల్ ఉండ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి పాలకవర్గ సభ్యులతో కలసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025సంవత్సరంలో రైతులకు వర్షాలు సరిగా కురిసి పంటలు పండి లాభాలు గడించాలని ఆకాంక్షించారు. అలాగే నాలుగో విడత రుణమాఫీలో భాగంగా సంఘ రైతులకు 74 మందికి 59,92,005/రూపాయలు రుణమాఫీ ప్రభుత్వం ద్వారా సంఘానికి వచ్చాయని తెలిపారు. దీనికి సంబంధించిన లిస్టు సంఘ కార్యాలయం చొప్పదండిలో అందుబాటులో ఉందని రైతులు సంఘంలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అలాగే మాఫీ అయినా రైతులు కొత్తగా పంట రుణాలు సంఘం నుండి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దా మహేష్ గౌడ్ గారు డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి,నాంపల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి,సత్తు నర్సయ్య,కోస్న తిరుపతి రెడ్డి,బండారి కొమురయ్య,మంగలారపు మల్లారెడ్డి, దుర్గం పద్మ, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో పలువురు ప్రముఖులు

వేములవాడ, ప్రభాతవార్త.





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా ఎసీ ్ప అఖిల్ మహాజన్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఆలయ ఉద్యోగులున్నారు.

## సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

గొల్లపల్లి ప్రభాతవార్త. :



సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ అధ్యక్షులు సామల చిన్నగంగారం అన్నారు.గొల్లపెల్లి మండలం లోత్తునుర్ గ్రామం లో మార్కండేయ స్వామి ఆలయ ఆవరణలో పద్మశాలి సంఘ సభ్యుల సమక్షంలో సంఘ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా సామల చిన్న గంగారాం,ఉపాధ్యక్షులు కొప్పు గంగాధర్ కోశాధికారి కొప్పు గంగాధర్ నూతనంగా ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గానికి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం అందించిన ఎమ్మెల్యే

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణం భాగవంతరావు నగర్ చెందిన పండుగ సంతోష్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు తెలుపగా అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 6 లక్షల రూపాయలను మంజూరు చేపించి ప్రభుత్వ విప్ స్వయానా వారి ఇంటికి వెళ్లి బాధితులకు అందజేసి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## ప్రభుత్వ విప్ పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్ పల్లం సత్తయ్య ఇటీవల మరణించగా, బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా, సింగల్ విండో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు గొట్టె రుక్మిణి, నాలుక సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు జెర్రిగల వెంకటేష్, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, మంథని మల్లేశం, నాయకులు పల్లం నర్సయ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ ధన్యవాదాలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ సీనియర్ సివిల్ కోర్ట్ లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నియామకమైన బొడ్డు ప్రశాంత్ కుటుంబసభ్యులతో కలిసి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బొడ్డు ప్రశాంత్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బొడ్డు ప్రశాంత్ కుమార్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన గట్టు బాబు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన పోలవేణి గట్టు బాబు ఇటీవల సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపల్లి లో కారు ప్రమాదం జరుగగా ఒకరు మృతిచెందగా ముగ్గురు కరీంనగర్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా శనివారం అత్యవసర చికిత్స నిమిత్తం గట్టు బాబును హైదరాబాద్ లోని హాస్పిటల్ కు తరలించారు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారని డాక్టర్లు తెలిపారు.

## ఎడిటర్ వేణుగోపాలపై దాడికి ఖండన

కాటారం, జనవరి 1, ప్రభాతవార్త

వీక్షణం ఎడిటర్ పై మతోన్మాదుల దాడి పట్ల ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పీక కిరణ్ ఖండిస్తున్నట్లు బుధవారం ప్రకటనలో ఖండించారు. పీక కిరణ్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో జీవించే హక్కు మాట్లాడే హక్కు స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించుకునే హక్కులు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. కొంతమంది ఉన్మాదులు భావాలను ఆలోచనలను ప్రకటించే స్వేచ్ఛ లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించే శక్తులను సంఘటితంగా ఎదుర్కొందాం అని తెలిపారు. మేధావులకు అండగా నిలుద్దాం అని, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ పై దాడిని ఖండించాలని పీక కిరణ్ తెలిపారు.

# వేములవాడ వార్త

## ప్రభుత్వ విప్ ను కలిసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

చందుర్తి జనవరి 1 ప్రభాతవార్త:



వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో సంఘం నాయకులు మంగళవారం కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిల్ల వెంకట రాములు,అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, సిలువేని మల్లేశం, రుద్రంగి మండల అధ్యక్షులు,వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి చిగుర్ల పరుశురాం,మహిళా విభాగం అధ్యక్షురాలు నాగరం కొమురవ్వ, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కని త్రివేణి, జిల్లా సెక్రెటరీగా మచ్చ అనసూర్య, బండారి రేవతి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులుగా కోడెం రవి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

చందుర్తి జనవరి 1 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, డిసెంబర్ 16వ తేదీ నుండి ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నారు, మంగళవారం 17వ పాశరవం కార్యక్రమం నిర్వహించారు, ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యుల ఆధ్వర్యంలో ప్రతిరోజు వేకువజామున తిరుప్పావై ప్రవచనాలను వినిపిస్తున్నారు, ధనుర్మాస ఉత్సవాల భాగంగా ప్రతిరోజు వేకువ జామునే భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు చేస్తున్నారు, మహిళలు మంగళహారతులతో స్వామివారికి హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, ఈనెల 12వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించి అదే రోజు ఆలయంలో గోదా రంగనాథ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కాటారం, జనవరి 1, ప్రభాతవార్త

కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ కాలనీలో కాలనీ వాసులు అందరూ ఒక చోట కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నట్లు కాలనీ వాసులు ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు అందరూ కలసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరూ శుభాకాంక్షలు తెలియపరచుకున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలు, మహిళలు అందరూ కలిసి నృత్యాలు ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆత్మకూరి కుమార్, ఎడ్ల సతీష్, దుంపల మెరుగు మహేందర్, రేపాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జి.యం.లు

రామగిరి ప్రభాతవార్త:



డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం స్థానిక రామగిరి అతిథి గృహం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు. రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ఆర్.జి3 ఏరియాకు నిర్దేశించిన 5.78 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.77లక్షల టన్నులు అనగా 100 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 45.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 39.23 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 87 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని,అదేవిధంగా 6.59 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియ జేస్తూ డిసెంబర్ నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.83 లక్షల టన్నులు అనగా 86 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.94 లక్షల టన్నులు అనగా 118 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి డిసెంబర్ నెలలోనిర్దేశించిన 0.09 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 145 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగు లందరికి వారు అభినందనలు తెలియజేశారు. మున్ముందు ఉద్యోగులందరూ బాధ్యతా యుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ఐఈ డిజియం కె. చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుద ర్శనం, డిపియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో నూతన సంవత్సర వేడుకలు

ఓదెల ప్రభాత వార్త:



పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో 2025 నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఉద్యమకారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం తెలంగాణ రాష్ట్రం ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒకరు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడిపంటలతో జీవించాలని శ్రీ మల్లికార్జున స్వామి కోరుకున్నట్టు తెలిపారు... జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణ రావు , మక్కన్ సింగ్ , ఎంపీ వంశీ ల నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని కోరుకున్నారు... ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, జిల్లా ఉపాధ్యక్షులు జంగం కొమురయ్య , జిల్లా కార్యదర్శి నేదురి మల్లేష్ , మండల కార్యదర్శి సుంచు సంపత్ , నాయకులు గుర్రం సదానందం , కందుల అభిలాష్ , కందుల రిషిద్ కుమార్ , మొగిలి సాయికుమార్ , మొగిలి రాజ్ కుమార్ , మొగిలి కుమార్ , మొగిలి లక్ష్మణ్ , ముత్యాల లక్ష్మణ్ , మొగిలి అనిల్ , తోట్ల సిద్దు , చెరుకు సదయ్య , సూత్రాల నాగనందం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

కాటారం, జనవరి 1, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో బొడ్డు లక్ష్మి నారాయణ, డోంగగిరి బుచ్చయ్య మరియు బొమ్మన మొండక్కలు ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. పరామర్శలో వారితో పాటు బిఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, పంతకాని సడువలి, మండల లక్ష్మారెడ్డి, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడువలి, శ్రీలక్మి చౌదరి, వంగల రాజేందర్ చారీ, జక్కు శ్రవణ్, జాడి శ్రీశైలం, చల్ల శేఖర్, కొండపర్తి రవి, గడ్డం చంద్రయ్య, పోడేటి లింగయ్య రామిల్ల రాజు, బొడ్డు సుధాకర్, రత్న రమేష్ రెడ్డి, నాగమణి, బోడ తిరుపతి, గడ్డం శ్రీనుతో పాటు ఉన్నారు.

## పెరిగిన సివిల్ సప్లై హమాలి రేట్ల జిఓను వెంటనే విడుదల చేయాలి

**-హమాలీల సంఘం అధ్యక్షుడు సురేష్**

చిట్యాల, జనవరి 1 ప్రభాతవార్త:




సివిల్ సప్లై హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల జీవోను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని సివిల్ సప్లై హామాలీల సంఘం అధ్యక్షుడు సరిగొమ్ముల సురేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోడౌన్ ఎదుట హమాలీలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం 04. అక్టోబర్ 2024 జరిగిన సమావేశంలో సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల పెంచుతున్నట్లు జీవో ఇచ్చినట్లు చెప్పారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ. విడుదల చేసి నేటికీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం , పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాల్ కు రూ 26 నుండి రూ 35లకు పెంచాలి. రూ 350 కిలోల బెల్స్ బండల్ కు ఒక్కటికి ఎగుమతి, దిగుమతులకు రూ.200 లు పెంచాలని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి రూ.1200లకు పెంచి చెల్లించాలని, ఇయస్ ఐ సౌకర్యం కల్పించాలని హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బోనస్ రూ.6500 నుండి రూ.10 వేల లకు పెంచి చెల్లించాలని రిటైర్డ్ అయిన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, హమాలీ కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని, యూనిఫాం కుట్టుకూలి రూ.1300 నుండి రూ 2 వేలకు పెంచాలని గోడౌన్ లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను, నియమించుకునే అధికారం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసి ఎటిఎం, ఎటిఆర్ ను పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయీస్ హమాలి కార్మికులు ఆరేపల్లి సమ్మయ్య, గుర్రపు నర్సయ్య, దాసరపు సాంబయ్య, శీలపాక నాగరాజు, మొ లుగూరి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లిలో చీరల పంపిణి

పర్వతగిరి, జనవరి 1. ప్రభాతవార్త

మండలంలోని గోపనపల్లి గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఐపిసి మేనోర ప్రార్థన మందిరంలో కేక్ కట్ చేసి నిరుపేద మహిళలకు చీరల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఫాస్టర్ ప్రభాకర్, ఫాస్టరమ్మ హైమావతి, సంఘ పెద్దలు జన్ను జక్కరియా, సరిత, లుధియా, గుండె సంతోష్, రేణుక, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## మెటర్నిటీ, మ్యారేజ్ గిఫ్ట్ క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలి

**- భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తిరునహరి రాజు**

ముత్తారం, ప్రభాతవార్త.



మెటర్నిటీ, మ్యారేజ్ గిఫ్ట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తిరునహరి రాజు అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తూ సంక్షేమ బోర్డు నుంచి లేబర్ కార్డు పొందిన కార్మికుల కూతురుకు సంబంధించి మెటర్నిటీ, మ్యారేజ్ గిఫ్ట్ 30వేల రూపాయలు వస్తాయని అన్నారు. మండలంలో చాలా మంది కార్మికులు క్లైమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, సంక్షేమ బోర్డు నుంచి పథకాలు సమయానికి అందక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొలాని కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల రాజయ్య, రమేష్, సిద్ధ శ్రీనివాస్, ఏనుగురి తిరుపతి, రామిండ్ల శ్రీశైలం తదితరులున్నారు.

## ఎంఆర్‌పిఎస్ ముత్తారం గ్రామ కమిటీ ఎన్నిక

**- గ్రామ శాఖ అధ్యక్షునిగా ఇనుముల వంశీ**

ముత్తారం, ప్రభాతవార్త.



ఎంఆర్‌పిఎస్ ముత్తారం గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు కాసిపేట మధునయ్య, ఎంఎస్‌పి అధ్యక్షుడు అగ్గిమల్ల కొమురయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించి ఈ సందర్భంగా ముత్తారం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా ఇనుముల వంశీ ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఇనుముల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రామిల్ల శ్రీశైలం, కార్యదర్శిగా గజ్జల రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా ఇనుముల శ్రీనివాస్, ఇనుముల పవన్, రామిండ్ల కుమార్, రామిండ్ల శ్రీను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునికి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్.

***మోత్కూర్ జనవరి 1 ప్రభాతవార్త***

మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్యను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు నూతన సంవత్సరంలో రైతులు ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని వారి యొక్క యోగ యోగక్షేమం తెలుసుకొని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పని చేయాలని ప్రముఖులు సూచించినట్లు మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు తెలిపారు



## రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని వేద పండితులతో పూజలు.

***మోత్కూర్ జనవరి 1 ప్రభాతవార్త***

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని కాంక్షిస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి పూర్ణచంద్రరాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ బుధవారం హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పైల నర్సి రెడ్డి మోత్కూరు మండలం నాయకులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

***అడ్డగూడూరు. జనవరి 01 ప్రభాత వార్త:***

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూజారి నర్సయ్య బుధవారం బోడుప్పల్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# సత్‌ప్రవర్తనతో ఉంటే పేద ఖైదీలకు బెయిల్ ఇప్పించేందుకు కృషి

## - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

***హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త***

వివిధ కేసులలో ముద్దాయిలుగా ఉండి జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్‌ప్రవర్తనతో ఉంటే అలాంటి ఖైదీలు ఉంటే మానవతా ధృక్పధంతో బెయిల్ ఇప్పించి కుటుంబ సభ్యులతో కలిసి ఉండేలా కృషి చేస్తానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నూతన సం వత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌తో కలిసి హుజూర్‌నగర్ సబ్‌జైలును సందర్శించి అందులోని ఖైదీలతో కలిసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొ ని అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంతో తప్పులు చేసి జైలు శిక్షతో కుటుంబాలకు దూరంగా ఉన్న ఖైదీలు మంచి మార్పు తెచ్చుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు అడుగులు వేయాలని ఈ సందర్భంలో ఎవరికైనా ఏమైనా ఇబ్బంది ఉంటే వారికి అన్ని విధాలా సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఖైదీలకు నాణ్యమైన భోజనం మెను ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. జైలులో ఏమైనా సమస్య లున్నాయా అని ఖైదీలను అడగగా వారు లేదని సమాధానం ఇచ్చారు. కార్య క్రమంలో భాగంగా ఆయన ఖైదీలకు వంట వండే వంటశాలను పరిశీలించి అందులో బియ్యం , పప్పు, నూనె వంటి వస్తువుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మంత్రివెంట ఆర్డీవో వి.శ్రీనివాసులు,అదనపు ఎస్పీ నాగేశ్వరరావు,డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,జైలు సూపరిండెంట్ మంగ్తానాయక్,జైలు వార్డన్ సీతయ్య,సబ్ జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

***మేళ్లచెరువు జనవరి 1 ప్రభాతవార్త***

స్థానిక ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న దక్షిణకాశీగా విరాజిల్లుతున్న శ్రీస్వయంభు శివలింగమును బుధవారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ఆలయ మర్యాదలతో ఘనమైన రీతిలో మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. తదుపరి రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌ను వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములు ఆలయ మర్యాదలతో వేదపఠనం నిర్వహించి ఆశీర్వదించి సత్కరించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో జరిగిన మహా శివరాత్రి తిరునాళ్ల జాతర బ్రహ్మోత్సవముల ఏర్పాట్ల సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 5 రోజుల మహా శివరాత్రి బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు తిరునాళ్ల జాతర ఏర్పాట్ల గురించి అన్ని వివరములు తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు, ఆలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో శ్రీనివాసులు,తహసిల్దార్ జ్యోతి,సిఐ రజితారెడ్డి,ఎస్ఐ పరమేష్,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, కాకునూరు భాస్కర్‌రెడ్డి,చాగంరెడ్డి గోవిందరెడ్డి,కొట్టె సైదేశ్వరరావు,ఒరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు,కర్నాటి సత్యనారాయణరెడ్డి,సుంకర చందర్‌రావు,పసుపులేటి శంభయ్య,పందిరి నాగిరెడ్డి,ఉన్నూరు వెంకటేశ్వరరావు,కూన్‌రెడ్డి కొండాడ్డి,లంకె ల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు,ఆలయ అభివృద్ధి కమిటిల సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,గ్రామపెద్దలు,పలుశాఖల ఉద్యోగులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## యువకుడు ఆత్మహత్య

***రామన్నపేట, జనవరి ప్రభాతవార్త :***

ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై రామన్నపేట పోలీసులు బుధవారం నాడు కేసు నమోదు చేశారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం (21) దుబ్బాక గ్రామంలోని బత్తుల రమేష్ కోళ్ల ఫారంలో గత 2సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. మంగళవారం డిసెంబర్ 31 రాత్రి కోళ్ల ఫారంలో ఫారం యాజమాని బత్తుల రమేష్, ఆయన తండ్రి బత్తుల భిక్షమయ్య, బండారి రాములుతో కలిసి రాత్రి దాదాపు 11.00 గంటలవరకు మద్యం సేవించారు. బండారి రాములును ఇంటిదెగ్గర దిగబెట్టడానికి బత్తుల రమేష్ బైక్ పై వెళ్లి తిరిగి కోళ్లఫారంలో తండ్రి భిక్షమయ్య, కొండగడప శివరాంతో కలిసి నిద్రించారు. తెల్లవారుజామున 4గంటలకు కోళ్లకు నీళ్లు పెట్టడానికి కొండగడప శివరాంను చూడగా కదపడలేదు. ఫోన్ చేసిన ఫోన్ తీయకవడంతో అటుఇటు వెతుకుతుండగా ఫారంలోని షెడ్డుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని చనిపోయి ఉండటంతో పోలీసులకు పిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.మల్లయ్య తెలిపారు. ఇదిలా ఉండగా శివరాం మృతికి కుటుంబ సభ్యులు, బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ భువనగిరి చిట్యాల రహదారిపై ధర్నా నిర్వహించారు. స్థానిక ఎస్సై మల్లయ్య ధర్నా వద్దకు చేరుకొని నచ్చచెప్పడంతో ధర్నా విరమింపజేశారు.



## క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి కేటీఆర్

***భువనగిరి రూరల్ జనవరి 01 ప్రభాతవార్త :***

భువనగిరి పట్టణ కేంద్రంలోని జలీల్ పూర ఖదీమ్ జామియా ఇస్లామియ అరేబియా ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం పాఠశాల కు సంబందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం మాజీ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి మైనారిటీ, ఇతర వర్గాల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు ఇక్బాల్ చౌదరి, సెక్రటరీ ఎండి కాజాం అహ్మద్,యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

***అడ్డగూడూరు. జనవరి 01 ప్రభాత వార్త:***

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూజారి నర్సయ్య బుధవారం బోడుప్పల్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# డెంగ్యూ బారిన పడుతున్న కాలనీవాసులు

**- ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు**

**- పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ**

కొనారావుపేట, ప్రభాతవార్త:

కొద్ది రోజులుగా ఆ కాలనీవాసులను డెంగ్యూ విష జ్వరాలు భయపెడుతుంది. ఐదు రోజుల క్రితం డెంగ్యూ వ్యాధి బారిన పడి ఒకరు మృతి విషయం తెలిసిందే. దీంతో ఆ కాలనీలో వ్యాధి బారిన పడి ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. డెంగ్యూ,విష జ్వరాలతో బాధపడు తున్న ఆ కాలనీ వైపు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న కాలనీలో డెంగ్యూ, విషజ్వరాలతో బాధలు పడుతున్నారు. కాగా ఐదు రోజుల క్రితం ఆ కాలనీకి చెందిన లోకుర్తి లచ్చయ్య డెంగ్యూ వ్యాధితో మృతి చెందాడు. లచ్చయ్య మనవడు భవదీప్ (8) అనే బాలునికి సిరిసిల్లలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. అదేవిధంగా లోకర్తి రిషి వర్ధన్ (12) జ్వరంతో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చాడు. బొయిని రాజు , బోయిని వరుణ్, లకు విష జ్వరం రావడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చారు. ఇలా ఒకే కాలనీకి చెందిన పలువురికి జ్వరం డెంగ్యూ సోకడంతో ఆ కుటుంబాలు భయాం దోళనలకు గురైతున్నాయి. ఆ కాలనీలో పారిశుద్యం లోపించడంతోనే విష జ్వరాలు ప్రబలు తున్నాయని ఆ కాలనీవాసులు ఆరోపి స్తున్నారు. అంతేకాకుండా జ్వరాల బారిన పడిన తమకు వైద్య సేవలు అందించేందుకు ఇటువైపు సిబ్బంది కన్నెత్తి చూడడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి తమకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

# ప్రజలకు పోలీసులు సమర్థవంతమైన సేవలు అందించాలి

**- విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

చందుర్తి జనవరి 1 ప్రభాతవార్త:



ప్రజలకు పోలీసులు సమర్థవంతమైన సేవలు అందించాలని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు బుధవారం రోజున చందుర్తి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబం ధించిన వివరాలను స్థానిక ఎస్సై అంజయ్యను అడిగి తెలుసుకొన్నారు, స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టపరమైన న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని,విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుం టామన్నారు,సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు,.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది, 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పిం చాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్నారు, జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీతో పోలీసు సిబ్బంది అప్రమత్త మయ్యారు, ఈ కార్యక్రమంలో సిఐ, వెంకటేశ్వర్లు, ఎస్ఐ అంజయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండంలో 300 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సుమారు 300 కోట్ల రూపాయలతో రామగుండం నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఏ ఒక్క రైతన్నకు అన్యాయం జరగనివ్వమని, 2లక్షల వరకు రుణ మాఫీ అందరికీ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే 25వేల కోట్లకు పైగా రుణ మాఫీ చేశామని అన్నారు. అలాగే ఓ వైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని బిఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్త పరిచారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంతోపాటు సన్నాలకు 500 బోనస్ కూడా ఇచ్చామన్నారు. అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే 55వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతి పనిని పారదర్శకతతో పని చేస్తున్నామని అన్నారు. దావోస్‌కు వెళ్లి కోట్ల నిధులు తీసుకు వచ్చామన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి విషయంలో కొత్తగా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న మెడికల్ కాలేజీలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. రామగుండంలో త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు. పట్టణ,



గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. బండల వాగు ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సలహాలతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, గుండేటి రాజేష్ తదితరులున్నారు.

# స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో 2025 నూతన సంవత్సరం సందర్భంగా సామాజిక కార్యకర్త, ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్, అగ్రికల్చర్ ఫర్టిలైజర్ సభ్యులతో తన మిత్రులతో కలిసి బుధవారం స్పందన పిల్లల అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ మంచిగా చదువుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలు పిల్లలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ రావు, జక్కే బాలరాజు, వంతడుపుల ప్రశాంత్, ఆకారపు చిరంజీవి, మహంకాళి శివ, దొడ్డె రాజు, మ్యాడగని సురేష్, శ్రీకాంత్, అనిల్, మిడిదొడ్డి సాయిరాం, రాకేష్, అరుణ్ పాల్గొన్నారు.



# పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకొని, స్వామివరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం గావించగా, ఈవో వినోద్ రెడ్డి శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి వచ్చే భకక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కోడెను కడితే కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆశీస్సులతో ఆలయ అభివృద్ధితోపాటు పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రూ.127 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని, పనుల్లో ఎలాంటి అవంతరాలు చోటు చేసుకోకుండా త్వరగా పూర్తయి భక్తులకు మెరుగైన వసతులు కలిగేల చూడాలని స్వామివారితోపాటు అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# వైభవంగా అయ్యప్ప సామూహిక పడిపూజ మహోత్సవం

**- హాజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

గొల్లపల్లి ప్రబాతవార్త :



గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సర పర్వదినాన సామూహిక అయ్యప్ప దీక్షస్వాముల బందం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక మహాపడిపూజ బుధవారం వైభవంగా జరిగింది. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై పడిపూజలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు వీరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాత ఎమ్మెల్యే దీక్షస్వాములకు, గ్రామస్తులకు బిక్ష ఏర్పాటు చేశారు. సామూహిక పడిపూజలో జగిత్యాల గురుస్వాములు నీలం దశరథరెడ్డి, బ్రహ్మశ్రీ కట్ట సత్యనారాయణ, గందె వేణు, గందం పరందాములు, అల్లాడి వెంకన్న, గురుస్వాముల పర్యవేక్షణలో గణపతి, గౌరీదేవి, షణ్ముక, అయ్యప్పస్వామికి పూజలు చేశారు. అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి ఎమ్మెల్యే, దీక్షస్వాములు పూలు, పండ్లు, పంచామతాభిషేకం, పేటతుల్లి ఘనంగా జరిగాయి. మహిళలచే కుంకుమార్చన పూజలు చేశారు. మండలంలోని అయ్యప్ప భక్తులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. స్వాములు పాడిన పాటలు, పేటతుల్లి ఆటలు ఆకట్టుకున్నాయి. జగిత్యాల రిటైర్డ్ ఏఎస్సై మల్లయ్య వేసిన నసింహస్వామి వేషాదారణ, పోతలింగన్న నృత్యాలు, పాటలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. 18వ గురుస్వామిగా గురుదండన కచ్చు కొమురయ్యకు, బొమ్మెన కుమార్, నరేందర్, ముక్తామణి గురుస్వాములు గురుదండన బహూకరించగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమోంటో అందజేశారు. కంచి కిషన్ ఆర్కెస్ట్రా సంగీత విభావరి పాటలు హోరెత్తాయి.విప్ లక్ష్మణ్ కుమార్ అయ్యప్ప స్వాములకు బిక్ష, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాసరి తిరుపతి, ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు నిసాంత్ రెడ్డి, గురుస్వామి తాండ్ర లక్ష్మణ్‌గౌడ్, బొమ్మెన కుమార్, తొట్ల లక్ష్మీరాజం, గోపి, వెంకన్న, గాయకులు కిష్టంపేట రమేశ్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.